130 ఏళ్ల నాటి అరుదైన నాణెం..

## వేలంలో కోట్లు పలికిన ధర!

1894-ఎస్ బార్బర్ డైమ్ వేలంలో రూ.10 కోట్లకు పైగా ధర

24 నాణేలను మాత్రమే ముద్రించిన శాన్ ఫ్రాన్సిస్కో మింట్

ప్రస్తుతం మనుగడలో 9 నాణేలు

36 ఏళ్ల తర్వాత మార్కెట్లోకి రావడంతో ఈ నాణేనికి భారీ ధర




2 లో


# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:19 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు ఆదివారం13 సెప్టెంబర్ , 2026 పేజీలు:12 వెల:10రూ/-


బ్రిక్స్ ఎవరికీ

## వ్యతిరేకం కాదు

బ్రిక్స్ సభ్యదేశాలు గ్లోబల్ సౌత్ దేశాలకు దిశానిర్దేశం

బ్రిక్స్ సదస్సుకు రెండేళ్లు పూర్తి

బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం




న్యూఢిల్లీ: బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం న్యూఢిల్లీలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వృద్ధికి చోదకశక్తులుగా ఉన్న దేశాలకు ప్రపంచ పాలనలో మరింత కీలక పాత్ర దక్కాలని, ఏకాభిప్రాయంతోనే బ్రిక్స్ కూటమి ముందుకు సాగుతుందని, ఏ దేశానికీ వ్యతిరేకంగా పనిచేయదని స్పష్టం చేశారు.ప్రారంభోపన్యాసంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ సంస్థలలో గ్లోబల్ సౌత్ దేశాలు ముందు వరుసలో ఉంటున్నప్పటికీ, నిర్ణయాధికారంలో మాత్రం వెనుకబడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 'అధికారాల పిరమిడ్'ను ప్రతి దేశానికీ గళం వినిపించే, ప్రతి సభ్యునికీ భాగస్వామ్యం ఉండే 'భాగస్వామ్య వేదిక'గా మార్చాలని పిలుపునిచ్చారు. మానవాళి పురోగతే దీనికి కేంద్రంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ లక్ష్య సాధన కోసం బ్రిక్స్ సంస్కరణల రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని మోదీ ప్రతిపాదించారు. ప్రాతినిధ్యం, ప్రతిస్పందన, నియమ-నిర్మాణం అనే మూడు స్తంభాలపై ఈ రోడ్‌మ్యాప్ దృష్టి సారించాలని సూచించారు. ప్రాతినిధ్యం వివరాలు2లో..

గణేశ్ ఉత్సవాలపై

## సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్

గణేశ్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి

మండపాల నిర్వహకులు పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచన

నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం



హైదరాబాద్:హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గణేశ్ మండపాల నిర్వాహకులు, పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖల సమన్వ యంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మా ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజలు, గణేశ్ ఉత్సవాల నిర్వాహకుల సమస్యలను తెలుసుకునేందుకే స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తున్నానని చెప్పారుగణేశ్ మండ పాలకు ప్రముఖులు, అతిథులను వివరాలు2లో..

ప్రపంచ నేతలకు

## మోదీ స్వాగతం



2 లో

ఏపీకి భారీ

## వర్ష సూచన

దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరంలో అల్పపీడనం

ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాల అంచనా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత సూచన

మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశం




దక్షిణ ఒడిశా – ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో నెలకొన్న అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దీని ఫలితంగా శని, ఆదివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వివరాలు2లో..

# పేదల వైద్య ఖర్చు తగ్గిస్తాం

ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం. :సీఎం చంద్రబాబు

అమరావతి: కేంద్రం సహకారం, రాష్ట్ర సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే నెం.1 స్థానం దక్కిందని సీఎం చంద్రబాబుఅన్నారు. విజయవాడలోని పాత ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లను కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. 500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, తద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా ఖర్చు తగ్గుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సంజీవని ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోందన్నార"ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌గా మారబోతోంది. ఆయుష్మాన్ భారత్ పథకంతో చాలామందికి ప్రయోజనం చేకూరుతుంది. అర్హులైన వారికి రూ.5లక్షల ఆరోగ్య బీమా వర్తిస్తుంది. జేపీ నడ్డా నాయకత్వంలో ఆరోగ్య రంగంలో కొత్త విప్లవాలు వచ్చాయి. ఆరోగ్య రంగంలో పెనుమార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం. 2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం ప్రథమ స్థానంలో ఉండాలి" అని సీఎం అన్నారు.రూ.64వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం: జేపీ నడాఏపీలో రూ.1,271 కోట్లతో 24 క్రిటికల్ బ్లాకులు, 25 ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు, 33 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నిర్మించబోతున్నామని కేంద్రమంత్రి జేపీ నడ్డా (జ్రీ ఛీఎఝ)తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి మాట్లాడారు. చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. "గత దశాబ్ద కాలంగా దేశంలో ఎన్నో ఆరోగ్య విధానాలు తీసుకొచ్చాం. ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు గర్విస్తున్నా. ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనలో ఇదో ముందడుగు. ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన చంద్రబాబుకు అభినందనలు. కొవిడ్ తర్వాత ఆరోగ్య వ్యవస్థలను పటిష్టం చేయడంపై మోదీ దృష్టి సారించారు. వచ్చే ఐదేళ్లలో రూ.64వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయబోతున్నాం. వంటగదే వివరాలు2లో..



మాక్ అసెంబ్లీపై

## పొంగులేటి ఫైర్

బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు

ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు

దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు

బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారు

పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది

అసెంబ్లీలో మంత్రి తీవ్ర ఆగ్రహం



క్వాంటం బయో వ్యాలీకి

## కేంద్రం కీలక సాయం

చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాకులు,ం

ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటీలను ప్రారంభించిన నడ్డా

సంజీవని పథకాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే దిశగా ఆలోచిస్తామని వెల్లడి

విజన్, నిబద్ధత కలిగిన నాయకుడు చంద్రబాబని ప్రశంస




విజయవాడ:విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదిక ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ... అమరావతిలో 'క్వాంటం బయో వ్యాలీ'ని ఏర్పాటు చేయాలనే చంద్రబాబు ఆలోచనను ఆకాశానికెత్తారు. బయో వ్యాలీకి జాతీయ స్థాయిలో గుర్తింపు ఇవ్వాలన్న వినతికి వివరాలు2లో..

## బీసీ రక్షణ చట్టానికి శ్రీకారం

బీసీ రక్షణ చట్టం అవగాహనం సదస్సులో పాల్గొన్న సవిత

బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు చంద్రబాబుతోనే సాధ్యమని వ్యాఖ్య

జగన్ ప్రభుత్వం బీసీలకు ద్రోహం చేసిందని విమర్శ



బీసీల ఆత్మగౌరవ జీవనమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి సవిత స్పష్టం చేశారు. విజయవాడ సమీపంలోని ఉన్న గొల్లపూడి బీసీ భవన్‌లో నిర్వహించిన 'బీసీ రక్షణ చట్టం' అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీలకు వివరాలు2లో..

హైదరాబాద్‌ను పచ్చదనం,

## సుస్థిరతకు మోడల్‌గా తీర్చిదిద్దుతాం

హైదరాబాద్: నగరాన్ని బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్‌బాబుతెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లును తెలంగాణ శాసనసభలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రవాణా కోసం కాంప్రిహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ చేశామని తెలిపారు. హైదరాబాద్ విస్తరణ పెద్దఎత్తున జరుగుతోందని, రాబోయే 30 ఏళ్ల అవసరాల దృష్ట్యా మరింత సమర్థంగా పాలన కోసం క్యూర్ చట్టం రూపొందించామని చెప్పారు"మూసీ పునరుజ్జీవం తొలిదశకు రూ.7,345.12 కోట్లతో అనుమతులు ఇచ్చాం. 20 టీఎంసీల గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాం. జీహెచ్ఎంసీని ట్రై కార్పొరేషన్లుగా విభజించుకున్నాం. అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేసేలా చట్టబద్ధ వ్యవస్థను రూపొందించాం. సీఎం అధ్యక్షతన క్యూర్ అత్యున్నత పాలకమండలిని ఏర్పాటుచేస్తున్నాం.



మహానగరపాలిక చట్టంలో సెక్షన్లు తగ్గించే ప్రణాళిక. మురుగునీటిని శుద్ధి చేసి చెట్ల పెంపకం, కాలుష్య నివారణకు వాడాలని ప్రభుత్వ యోచన. తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ రూపొందించుకుని ముందుకెళ్తున్నాం. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని వివరాలు2లో..

# బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదు

మొదటి పేజీ తరువాయి

గురించి వివరిస్తూ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)లో సంస్కరణలను ఇకపై వాయిదా వేయరాదని, స్పష్టమైన కాలపరిమితితో కూడిన లక్ష్యాలతో చర్చలు జరగాలని ఆయన నొక్కిచెప్పారు. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలలో ఓటింగ్ హక్కులు, నాయకత్వ పాత్రలు, విధాన ప్రాధాన్యతలను కూడా ప్రస్తుత ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. గత 20 ఏళ్లలో బ్రిక్స్ కూటమి ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుందని ప్రధాని మోదీ అన్నారు. సభ్య దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. "మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు వెళ్లే విధానంతోనే పనిచేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. భారత్ అధ్యక్షతన స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఈ అజెండాను సామాన్య ప్రజలతో అనుసంధానం చేసేందుకు దేశవ్యాప్తంగా దాదాపు 30 నగరాల్లో 350కి పైగా సమావేశాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు.

# గణేశ్ ఉత్సవాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్

మొదటి పేజీ తరువాయి

ఆహ్వానించే సందర్భంలో వారి వివరా లను స్థానిక కమిషనరేట్ కు అందించాలని సీఎం సూచించారు. ఊహించని పరిణామాలు చోటుచేసు కున్నప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపారు. ఎక్కడెక్కడ గణేశ్ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే పోలీసులకు సమాచారం అందించాలని నిర్వాహకులను కోరారు. మండపాల వివరాలు ముందుగానే అందు బాటులో ఉంటే ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లు పోలీసులకు మరింత సులభంగా ఉంటాయని చెప్పారుదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం తెలిపారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని పొందాలని సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగానే గణేశ్ నిమజ్జనాలకు అనుగు ణంగా కూడా ముందుగానే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. చెరువుల అభివృద్ధి పనులు చేపట్టే సమయంలోనే గణేశ్ నిమజ్జనాలకు అవసర మైన సౌకర్యాలను దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారు. చెరువుల చుట్టూ క్రేన్లు ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారగణేశ్ ఉత్సవాలు పూర్తయ్యే వరకు మున్సిపల్, పోలీస్ శాఖలు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించా లని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణలో పర్యవేక్షణ, సమన్వయం కోసం ప్రత్యేక అధికారు లను నియమించాలని తెలిపారు. పోలీస్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచిం చారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారునగరంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహిం చాలని సూచించారు. గణేశ్ ఉత్సవాల సంద ర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు కూడా పోలీస్, ప్రభుత్వ శాఖలకు సహకరించాలని కోరారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకుల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

# పేదల వైద్య ఖర్చు తగ్గిస్తాం

మొదటి పేజీ తరువాయి

ఫార్మసీ, ఆహారమే ఔషధమని చంద్రబాబు తరచూ చెబుతారు.. అది అక్షరాలా నిజం" అని జేపీ నడ్డా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి భారీ వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ హై అలర్ట్ ప్రకటించింవిపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో, దక్షిణ కోస్తాలో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. శ్రీకాకుళం జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా.. విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రజలకు కీలక సూచనలు చేశారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద, భారీ హోర్డింగ్‌ల సమీపంలో ఉండరాదని కోరారు. ముఖ్యంగా మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకూడదని ఆమె స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

# 130 ఏళ్ల నాటి అరుదైన నాణెం.. వేలంలో కోట్లు పలికిన ధర!

ఒకప్పుడు కేవలం 10 సెంట్ల (సుమారు రూ. 8) విలువ కలిగిన ఒక చిన్న నాణెం, నేడు కోట్లాది రూపాయల విలువైన మహా సంపదగా మారింది. అమెరికాకు చెందిన అత్యంత అరుదైన '1894–ఎస్ బార్బర్ డైమ్' నాణెం ఇటీవల జరిగిన వేలంలో ఏకంగా 1,250,500 డాలర్లకు (సుమారు రూ. 10.4 కోట్లు) అమ్ముడుపోయింది. సెప్టెంబర్ 1న 'స్టాక్స్ బోవర్స్ గ్యాలరీస్' నిర్వహించిన ఈ వేలంలో పురాతన నాణేల సేకరణకారులు దీనిని దక్కించుకోవడం కోసం తీవ్రంగా పోటీపడ్డారఎందుకింత విలువఈ నాణేనికి ఇంత భారీ ధర పలకడానికి ప్రధాన కారణం అది అత్యంత అరుదైనది కావడమే. 1894 జూన్‌లో శాన్ ఫ్రాన్సిస్కో మింట్ ఈ డిజైన్‌తో కేవలం 24 నాణేలను మాత్రమే ముద్రించింది. వాటిలో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కేవలం 9 నాణేలు మాత్రమే మనుగడలో ఉన్నాయని నిపుణులు ధ్రువీకరించారు. దీంతో అమెరికాలోని అత్యంత అరుదైన నాణేల జాబితాలో ఇది ఒకటిగా నిలిచింది. ఈ నాణేనికి ఒకవైపు 'లిబర్టీ' చిత్రం, మరోవైపు "వన్ డైమ్" అని రాసి ఉన్న పూలదండ మధ్యలో "ఎస్" అనే మింట్ గుర్తు ఉంటుంది

చారిత్రక నేపథ్య1893లో సంభవించిన తీవ్ర ఆర్థిక సంక్షోభం కారణంగా కొత్త నాణేలకు డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో వీటిని ముద్రించారు. అయితే, కేవలం 24 నాణేలనే ఎందుకు ముద్రించారనే అంశంపై భిన్న కథనాలు ఉన్నాయి. మిగిలిపోయిన కొద్దిపాటి లోహంతో వీటిని తయారు చేశారని కొందరు చెబుతుంటే, అప్పటి మింట్ సూపరింటెండెంట్ జాన్ డాగెట్ తన బ్యాంకర్ స్నేహితులకు బహుమతిగా ఇచ్చేందుకు వీటిని ప్రత్యేకంగా ముద్రించారని మరో కథనం ప్రచారంలో ఉంది. ఈ రహస్యమే ఆ నాణెం విలువను మరింత పెంచింది. ఈ నిర్దిష్ట నాణేనికి కూడా ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. ప్రముఖ నాణేల సేకరణ నిపుణుడు డేవిడ్ బోవర్స్ 1957లో తన 19వ ఏట దీనిని కేవలం 4,750 డాలర్లకు కొనుగోలు చేశారు. సుమారు 36 ఏళు ్గా మార్కెట్లో ఎక్కడా కనిపించని ఈ నాణెం ఇప్పుడు వేలానికి రావడంతో భారీ ధర పలికింది. నాణేల కొరత, చారిత్రక ప్రాధాన్యం, దాని వెనుక ఉన్న నిగూఢ రహస్యం కలిసి ఒకప్పటి 10 సెంట్ల నాణేన్ని 130 ఏళ్ల తర్వాత కోట్లాది రూపాయల అరుదైన నిధిగా మార్చాయి.

# ప్రపంచ నేతలకు మోదీ స్వాగతం

న్యూఢిల్లీ: ఉక్రెయిన్, పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధాల ప్రపంచవ్యాప్త ప్రభావం నుండి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలను రక్షించడం లక్ష్యంగా రెండు రోజుల పాటు జరిగే (బ్రిక్స్ శిఖరాగ్ర2026) సమావేశాన్ని ప్రారంభించేందుకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీశనివారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తోసహా ప్రపంచ నాయకులకు భారతదేశానికి స్వాగతం పలికారు. ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతున్న ఇతర నాయకులలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, అబుదాబి యువరాజు మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్ అలీ, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్–సిసి, వియత్నాం ప్రధాని లే మిన్ హంగ్ ఉన్నారు. ఖచీ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్, ఔషో డైరెక్టర్ జనరల్ న్గోజీ ఒకోంజో–ఇవాలా, ఔషా చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్, న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (చీణదీ) ప్రెసిడెంట్ దిల్మా రౌసెఫ్, ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ చీఫ్ జూ జియాయ్ కూడా బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతున్నారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా సంక్షోభం, ట్రంప్ పరిపాలన కాలం నాటి వాణిజ్య, సుంకాల విధానాల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న తరుణంలో జరుగుతున్నందున, న్యూఢిల్లీలోని 'భారత్ మండపం'లో జరిగిన ఈ శిఖరాగ్ర సమావేశం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

# మాక్ అసెంబ్లీపై పొంగులేటి ఫైర్

హైదరాబాద్: ప్రజల ఆస్తుల పరిరక్షణే రెవెన్యూ సంస్కరణల లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత పాలకులు లక్షలాది ఎకరాలు చెరబట్టారని ఆక్షేపించారు. ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా వాళ్ల బండారం బయటపడుతుందని తప్పించుకొని తిరుగుతున్నారని విమర్శించారు. 22ఏ నిషేధిత భూముల అంశంపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శాసనసభలో పొంగులేటి మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను గత పాలకులు స్వప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డార"పదేళ్లలో కేసీఆర్ కుటుంబం, వాళ్ల బంధువులు మాత్రమే బాగుపడ్డారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ శాఖను కేసీఆర్ తనవద్దే ఉంచుకొని.. భూముల అక్రమాలకు పాల్పడ్డారు. భూములు కొల్లగొట్టేందుకే ధరణిని వాడుకున్నారు. రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాలను తమ సొంత ఆస్తిలా గత పాలకులు భావించారు. దివాళా తీసిన విదేశీ సంస్థకు ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారు. ధరణి పోర్టల్‌ను గుప్పిట్లో పెట్టుకొని అర్ధరాత్రి వేళ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. పోర్టల్‌లో దొర్లిన తప్పులకు లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగారు. వందల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు" అని పొంగులేటి అన్నారవారందరికీ పట్టా"రెవెన్యూ రికార్డుల ప్రకారం 387 గ్రామాలకు నక్షలు లేవు. దాదాపు 125 సంవత్సరాల తర్వాత గ్రామాల్లో సమగ్ర భూసర్వే చేపట్టాం. ధరణి ఉన్నప్పుడు 2.49 లక్షల దరఖాస్తులు ఉండేవి. భూభారతిగా మారిన తర్వాత మరో 3 లక్షల దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 5 లక్షల పైచిలుకు అప్లికేషన్లను పరిష్కరించాం. పరిష్కరించలేని వాటిని ఏ కారణంతో పరిష్కరించలేదో చెప్పాం. పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో సర్వే చేపట్టాం. ఆయా గ్రామాల్లో ఇప్పటికే భూమి మొత్తం సర్వే చేసి రైతులకు పాసుపుస్తకాలు ఇస్తున్నాం. వచ్చే ఏడాదిన్నరలోపు రాష్ట్ర వ్యాప్తంగా భూ సర్వే పూర్తి చేసి రైతులకు మేలు చేస్తాం. భూమి లేకుండానే పాసుపుస్తకాదొరల పాలనలో పాసుపుస్తకాలు ఉండేవి... భూములు మాత్రం ఉండేవి కాదు. ధరణి చట్టం తెచ్చి తమ బంధువులు, రాజకీయ అనుచరులకు పాసుపుస్తకాలు ఇచ్చారు. భూమి లేకుండానే ఆ పాసుపుస్తకాలకు రూ. కోట్ల రైతుబంధు ఇచ్చారు. భూమి లేనివారికీ రైతు బంధు ఇచ్చి.. వేల కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారు. ఒక్క నల్గొండ జిల్లాలోనే 14 వేల ఎకరాల్లో సర్వే చేస్తే 4 వేల ఎకరాలకు దొంగపట్టాలు ఉన్నాయి. అసలు అసెంబ్లీ ఇక్కడ నిర్వహిస్తుంటే.. మాక్ అసెంబ్లీ ఎందుకు? అసెంబ్లీకి రాకుండా మాక్ అసెంబ్లీ పెట్టుకొని అక్కడ డ్రామాలు ఆడుతున్నారు. చేసిన తప్పు ఒప్పుకొంటే ఇక్కడే ఉండేవారు కదా. ఒక్క రోజులోనే మ్యుటేషన్ చేయడం వల్ల ఎన్నో అక్రమాలు జరిగాయి. ధరణి పోర్టల్‌లో 80 మాడ్యుల్స్ పెట్టి పేద రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. ఇప్పుడు భూభారతి చట్టంలో 80కి బదులు కేవలం 5 మాడ్యూల్స్ పెట్టాం" అని పొంగులేటి తెలిపారుబీఆర్ఎస్ ఆ సమస్యను ఎందుకు పరిష్కరించలేద2023 డిసెంబర్‌నాటికి 22ఏ జాబితాలో ఉన్న భూముల వివరాలను మంత్రి పొంగులేటి సభకు వివరించారు. " 22ఏ జాబితాలో ఉన్న మొత్తం భూములు: 96,61,026 ఎకరాలు.లి అటవీ భూములు: 42,61,532 ఎకరాలు. నిషేధిత జాబితాలో ఉన్న అసైన్డ్ భూములు: 24,63,940 ఎకరాలు. నిషేధిత జాబితాలో ఉన్న ఇతర ప్రభుత్వ భూములు: 29,35,554 ఎకరాలు. ప్రైవేటు వ్యవసాయేతర భూమి: 1,95,812 ఎకరాలు ఉంది. 25 వేల ఇళ్లు నిషేధిత జాబితాలో ఉన్న మాట వాస్తవం. కొన్ని దశాబ్దాల క్రితం వారు అసైన్డ్ భూముల్లో ఇల్లు కట్టుకున్నది వాస్తవం. పేదల సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం అసైన్డ్ భూములు ఇచ్చింది. అసైన్డ్ భూముల విషయంలో ఏం చేయాలో సలహాలు ఇవ్వాలి. అసైన్డ్ భూములు ఉమ్మడి రాష్ట్రం నుంచే నిషేధిత జాబితాలో ఉన్నాయి. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ మరి సమస్యను ఎందుకు పరిష్కరించలేదు" అని పొంగులేటి ప్రశ్నించారు. 22ఏ నుంచి తొలగించి పేదలకు ఇచాకాగా.. ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి నిషేధిత జాబితాలోని మొత్తం భూములు 1,02,05,250 ఎకరాలని పొంగులేటి సభకు వివరించారు. " 22ఏలోని ప్రభుత్వ వ్యవసాయ భూములు: 96,36,777 ఎకరాలు. ప్రైవేటు వ్యవసాయ భూమి: 3,73,930 ఎకరాలు. వ్యవసాయేతర భూమి: 1,94,543 ఎకరాలు. ఇవి కాకుండా ఎండోమెంట్ భూములు 5,12,792 ఎకరాలు. బీఆర్ఎస్ దిగిపోయేనాటికి, ఇప్పటికి నిషేధిత జాబితాలోని భూమి 47,440 ఎకరాలు తగ్గింది. 23వేల ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రజలకు ఇచ్చాం. పాత జీవోల్లోని తప్పులను గుర్తించి.. మరో 20వేల ఎకరాలను 22ఏ నుంచి తొలగించాం. 22ఏ నుంచి తొలగించిన మొత్తం 47,440 ఎకరాల్లో ప్రతి ఎకరాకు లెక్కలు ఉన్నాయి. బీఆర్ఎస్ హయాంలో తొలగించిన 23వేల ఎకరాలకు లెక్కలు లేవని కమిటీ చెప్పింది.

# క్వాంటం బయో వ్యాలీకి కేంద్రం కీలక సాయం

మొదటి పేజీ తరువాయి

సానుకూలంగా స్పందించిన ఆయన, దీనికి అవసరమైన సాంకేతిక సాయం అందించేందుకు కేంద్రం నుంచి ఒక ప్రత్యేక నిపుణుల బృందాన్ని అమరావతికి పంపుతామని హామీ ఇచ్చారచంద్రబాబు రూపొందించిన 'సంజీవని' పథకం ప్రాధాన్యతను కొనియాడిన నడ్డా.. దీనిని జాతీయ స్థాయిలో అమలు చేసే దిశగా ఆలోచిస్తామని తెలిపారు. చంద్రబాబు ప్రస్తావించిన 'వంటిల్లే ఫార్మసీ – ఆహారమే ఔషధం' అనే ఆలోచన సరైనదని, మెరుగైన ఆరోగ్యానికి అదే మూలసూత్రమని కొనియాడారు.

ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ–నీవా వంటి సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో సీఎం చిత్తశుద్ధిని ఆయన అభినందించారు. చంద్రబాబు విజన్, నిబద్ధత కలిగిన అరుదైన నాయకుడని, ఆయన సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా వేదికపై చంద్రబాబుతో కలిసి నడ్డా సెల్ఫీ దిగడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వైద్య రంగానికి ఏపీ ప్రభుత్వం ఇస్తున్న అత్యున్నత ప్రాధాన్యతను మెచ్చుకుంటూ, కేంద్రం నుంచి రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలా సంపూర్ణ సహకారం ఉంటుందని నడ్డా హామీ ఇచ్చారు.

# బీసీ రక్షణ చట్టానికి శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యపడుతుందని చెప్పారుఎన్నికల ప్రచారంలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో 'బీసీ రక్షణ చట్టం' తీసుకొస్తున్నామని మంత్రి వెల్లడించారు. బీసీలను కులం లేదా వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణకు గురిచేసినా కఠిన శిక్షలు పడేలా జిల్లాల్లో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసి, 2 నెలల్లోనే విచారణ పూర్తిచేసేలా పక్కా నిబంధనలు రూపొందించామని స్పష్టం చేశారు. ఈ చట్టం కోర్టులలో బలంగా నిలబడేలా 156 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకున్నామన్నారు. గత జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి ద్రోహం చేసిందని మంత్రి విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తుందని ప్రకటించారు. అంతేకాకుండా చేతివృత్తుల వారికి ఊతమిచ్చే 'ఆదరణ 3.0' పథకాన్ని కూడా త్వరలోనే అమల్లోకి తెస్తామని హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌ను పచ్చదనం, సుస్థిరతకు మోడల్‌గా తీర్చిదిద్దుతాం



మొదటి పేజీ తరువాయి

లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచ నగరాలతో పోటీపడే స్థాయికి హైదరాబాద్ ఎదగాలి. పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించే స్థాయికి మనం చేరుకోవాలి. హైదరాబాద్ గత వైభవాన్ని కాపాడుకుంటూ భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేయాలి" అని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజా విశ్వాసం నిబంధనల సవరణ చట్టం బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో చిన్నపాటి సాంకేతికపరమైన 400 రకాల నేరాలను.. నేరపూరిత పరిధి నుంచి తొలగించాలని మంత్రి శ్రీధర్‌బాబు సభలో బిల్లు ప్రవేశపెట్టారు. ఈ చట్టం ద్వారా వ్యాపార నిర్వహణ మరింత సులభతరమవుతుందని తెలిపారు. చాలా కేసుల్లో చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ చట్టం అందరికీ ఉపయోగపడాలని ఆలోచిస్తున్నామని చెప్పారు. ఈ చట్టాలకు సంబంధించి కలెక్టర్లు, వ్యాపారులకు అవగాహన కల్పిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు.

# నీళ్ల గ్లాసు నుంచి చేతులు కలపడం వరకు.. రాష్ట్రపతి భద్రతలో ఇన్ని జాగ్రత్తలా!



రాష్ట్రపతి ఎక్కడికి వెళ్లినా ఆమె వెంట ఓ సైనిక అధికారి కనిపిస్తారు. అధికారిక కార్యక్రమం కావొచ్చు.. విదేశీ పర్యటన కావొచ్చు.. ముఖ్యమైన సమావేశం కావొచ్చు. రాష్ట్రపతికి కొన్ని అడుగుల దూరంలో ఆ అధికారి తప్పక ఉంటారు. ఆ అధికారే 'ఎయిడ్ డి క్యాంప్' (ఏడీసీ). బయటకు చూస్తే రాష్ట్రపతి వెంట నడిచే అధికారి మాత్రమే అనిపించినా.. ఏడీసీ బాధ్యతలు మాత్రం చాలా కీలకం. మాజీ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఏడీసీగా పనిచేసిన మేజర్ రిషబ్ సింగ్ సాంబ్యాల్ తాజాగా వెల్లడించిన విషయాలు ఈ బాధ్యత ఎంత కఠినంగా ఉంటుందో చెబుతున్నాయి. చుట్టూ ఏం జరుగుతుందో గమనించాలిరాజ్ శమానీ నిర్వహించే 'ఫిగరింగ్ అవుట్' పాడ్‌కాస్ట్‌లో సాంబ్యాల్ తన అనుభవాలను పంచుకున్నారు. సుమారు మూడేళ్ల పాటు రాష్ట్రపతి ముర్ముకు ఏడీసీగా పనిచేసిన ఆయన.. ఈ ఉద్యోగంలో అప్రమత్తతే అత్యంత ముఖ్యమని చెప్పారు. సైనిక శిక్షణలో అలసిపోయిన పరిస్థితుల్లోనూ చుట్టూ ఉన్న విషయాలను గమనించేలా ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారని వివరించారు. కొన్నిసార్లు 70 నుంచి 80 కిలోల బరువు మోసేలా చేస్తారని చెప్పారు. ఆహారం, నీరు, నిద్ర లేకుండా ఉంచిన తర్వాత కూడా పరిసరాలను గమనించాల్సి ఉంటుందని తెలిపారు. చెట్టు వెనుక హెల్మెట్ పెట్టి పరీక్షశిక్షణలో భాగంగా దారిలో అక్కడక్కడా కొన్ని వస్తువులను ఉద్దేశపూర్వకంగా ఉంచుతారని సాంబ్యాల్ చెప్పారు. ఉదాహరణకు చెట్టు వెనుక హెల్మెట్ పెడతారు. శిక్షణ పూర్తయ్యాక దారిలో ఏం చూశావని ప్రశ్నిస్తారు. అలసిపోయినా చుట్టూ ఏం జరుగుతుందో గుర్తించే సామర్థ్యాన్ని పెంచడమే దీని ఉద్దేశమని వివరించారు. రాష్ట్రపతి వంటి అత్యంత ముఖ్యమైన వ్యక్తికి సమీపంగా పనిచేసే సమయంలో ఈ అప్రమత్తత మరింత అవసరమని చెప్పారు. అయితే రాష్ట్రపతికి భద్రత కల్పించే బాధ్యత ఒక్క ఏడీసీదే కాదని స్పష్టం చేశారు. ప్రత్యేక భద్రతా విభాగాలతో కలిసి మొత్తం వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. చేతులు కలపడం కూడా. రాష్ట్రపతిని కలిసేందుకు వచ్చే ప్రతి వ్యక్తి ఉద్దేశాన్ని ముందుగానే తెలుసుకోవడం సాధ్యం కాదని సాంబ్యాల్ చెప్పారు. అందుకే చేతులు కలపడం, పాదాలకు నమస్కరించడం వంటి విషయాల్లోనూ భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని వివరించారు. రాష్ట్రపతిని కలిసే వారికి ముందుగానే సూచనలు ఇస్తారని తెలిపారు. సమావేశం సమయంలో తాను కూడా అక్కడే ఉంటానని చెప్పారు. ఎవరికైనా ఒక్కసారిగా భావోద్వేగం కలిగినా, అనూహ్యంగా ఏదైనా చేయాలనిపించినా వెంటనే స్పందించేలా భద్రతా బృందం సిద్ధంగా ఉంటుందని వివరించారు. నీళ్లు, ఆహారంపైనా ప్రత్యేక నిఘరాష్ట్రపతి తాగే నీటి గ్లాసు విషయంలోనూ జాగ్రత్తలు ఉంటాయని సాంబ్యాల్ వెల్లడించారు. ఆ గ్లాసును ఎవరు అక్కడ ఉంచారు? అందులో ఏమైనా ఉందా? అన్నది కూడా భద్రతా కోణంలో పరిశీలిస్తారని చెప్పారు. ఆహారానికి కూడా ప్రత్యేక భద్రతా విధానం ఉంటుందని తెలిపారు. రాష్ట్రపతి బయట భోజనం చేసే సందర్భాల్లో ముందుగానే చెఫ్‌ను పంపిస్తారని చెప్పారు. ఏం వండాలి? ఏ పదార్థాలు వాడాలి? ఏవి వాడకూడదు? అన్న విషయాలను ముందుగానే సూచిస్తారని వివరించారుఏడీసీ బాధ్యత కేవలం భద్రత కాదరాష్ట్రపతి అవసరాలను సమన్వయం చేయడం కూడా ఏడీసీ బాధ్యతల్లో భాగమేనని సాంబ్యాల్ చెప్పారు. ప్రధానిని రాష్ట్రపతి సంప్రదించాలనుకుంటే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ ప్రక్రియను సమన్వయం చేయాల్సి ఉంటుందని తెలిపారురాష్ట్రపతిని కలవాలనుకునే ఎవరైనా అధికారిక మార్గంలో అభ్యర్థన పంపవచ్చని చెప్పారు. వచ్చిన అభ్యర్థనలను రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది పరిశీలిస్తారని తెలిపారు. ప్రాధాన్యత ఆధారంగా సమావేశాలను ఖరారు చేస్తారని వివరించారు. రాష్ట్రపతి వ్యక్తిగత గదిలోకి మాత్రం సిబ్బందికి మాత్రమే ప్రవేశం ఉంటుందని చెప్పారుసుమారు 12 ఏళ్ల సైనిక సేవ తర్వాత సాంబ్యాల్ ఆర్మీ నుంచి ముందస్తు పదవీ విరమణ చేశారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం,సెప్టెంబర్,13, 2026

www.trinetnews.com

## తిరుపతిలో విషాదం.. సెల్ ఫోన్ కోసం బావిలోకి దిగి ఇద్దరు వలస కూలీల దుర్మరణం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

తిరుపతి నగరంలో ఒక హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. అలిపిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ కోసం బావిలోకి దిగిన ఇద్దరు వలస కూలీలు విషవాయువులు పీల్చి ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు మరియు జరిగిన పరిణామాలు ఇలా ఉన్నాయి:

ఘటన స్థలం మరియు మృతుల వివరాలు: తిరుపతి అలిపిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్‌బీఐ ట్రైనింగ్ సెంటర్ వెనుక ఉన్న ఒక బావిలో ఈ దుర్ఘటన సంభవించింది. ఒడిషా రాష్ట్రానికి చెందిన భీమ్‌రాజ్ (36), నరేష్ (21) లుగా మృతులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదం ఎలా జరిగింది: బావిలో పడిపోయిన సెల్ ఫోన్‌ను తీయడం కోసం మొదట భీమ్‌రాజ్ బావిలోకి దిగాడు. అయితే బావిలో ప్రమాదకర పరిస్థితులు ఎదురుకావడంతో, అతడిని రక్షించే ప్రయత్నంలో నరేష్ కూడా బావిలోకి దిగాల్సి వచ్చింది.



విషవాయువుల ప్రభావం: బావిలో ఉన్న తీవ్రమైన విషవాయువులను ఇద్దరూ పీల్చుకోవడంతో ఊపిరి ఆగిపోయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు.

పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది చర్యలు: సమాచారం అందుకున్న అలిపిరి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బావిలో నుంచి మృతదేహాలను వెలికితీసి, పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## విశాఖలో ఘోర అగ్నిప్రమాదం.. పెద్ద వాల్తేరు డిపోలో పూర్తిగా దగ్ధమైన ఆర్టీసీ బస్సు (వీడియో)



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

విశాఖపట్నం నగరంలో శనివారం తెల్లవారుజామున ఒక తీవ్రమైన అగ్నిప్రమాద ఘటన చోటుచేసుకుంది. నెల్లూరు నుంచి వచ్చిన ఒక ఆర్టీసీ బస్సు అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధం కావడంతో స్థానికంగా కలకలం రేగింది.?ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు మరియు జరిగిన పరిణామాలు ఇలా ఉన్నాయి:

డిపోలో ఘటన: విశాఖలోని పెద్ద వాల్తేరు డిపోకు సంబంధించిన పార్కింగ్ స్థలంలో సురక్షితంగా నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

పూర్తిగా దగ్ధం: క్షణాల వ్యవధిలో మంటలు బస్సు మొత్తం వ్యాపించడంతో, ఆ ఆర్టీసీ బస్సు పూర్తిగా కాలిపోయి బూడిదైంది.

దర్యాప్తు: ఈ అకస్మాత్తుగా జరిగిన అగ్నిప్రమాదానికి అసలు కారణాలు ఏమిటనే దానిపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని, అధికారులు దీనిపై విచారణ జరుపుతున్నారని సమాచారం.

## పర్చూరు వైయస్సీపీ ఇన్‌చార్జిగా గాదె మధుసూదన్ రెడ్డే కొనసాగింపు: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్పష్టీకరణ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

పర్చూరు నియోజకవర్గ వైయస్సీపీ రాజకీయాలకు సంబంధించి పార్టీ అధినేత స్పష్టతనిచ్చారు. పర్చూరు నియోజకవర్గ వైయస్సీపీ ఇన్‌చార్జిగా గాదె మధుసూదన్ రెడ్డే కొనసాగుతారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రాజకీయ పరిణామానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

స్పష్టీకరణ వెల్లడి: పర్చూరులో శుక్రవారం విలేఖరులతో మాట్లాడిన పర్చూరు మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టా రత్నరాజు ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.తాడేపల్లి సమావేశం: ఇటీవల తాడేపల్లిలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో నేరుగా మాట్లాడే అవకాశం తనకు లభించిందని, ఆ సందర్భంగా పర్చూరు సీటుపై



జరుగుతున్న ప్రచారానికి ఆయన తెరదించారని కట్టా రత్నరాజు తెలిపారు.

## మేకలు కాసుకుంటున్న మహిళపై అఘాయిత్యం.. ఇనుప రాడ్డుతో దాడి చేసిన నిందితుడు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో అత్యంత అరాచక ఘటన చోటుచేసుకుంది. మేకలు కాసుకుంటున్న ఓ మహిళపై దుండగుడు అఘాయిత్యానికి యత్నించగా, ఆమె ప్రతిఘటించడంతో ఇనుప రాడ్డుతో కిరాతకంగా దాడి చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

ఈ దారుణ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

**పొదల్లోకి లాక్కెళ్లి దాడి:** గోకవరం మండల పరిధిలో మేకలు కాసుకుంటున్న మహిళపై గుర్తుతెలియని వ్యక్తి బలవంతంగా పొదల్లోకి లాక్కెళ్లి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఆ దుర్మార్గుడిని ఆమె ప్రతిఘటించడంతో కక్షగట్టి ఇనుప రాడ్డుతో ఆమెపై తీవ్రంగా దాడి చేశాడు.

**తీవ్ర గాయాలు:** పోలవరం కాలువ సమీపంలో జరిగిన ఈ ఘోర దాడిలో బాధితురాలైన మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె ప్రాణాపాయ స్థితిలో నానా ఇబ్బందులు పడింది.

పోలీసుల దర్యాప్తు ముమ్మరం: సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. బాధితురాలికి వైద్య చికిత్స అందిస్తూ, పరారీలో ఉన్న నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు దర్యాప్తును తీవ్రతరం చేశారు.

## నరసరావుపేటలో ఘనంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

పలనాడు జిల్లాలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక వైయస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో పలు సంక్షేమ, సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**ఈ జన్మదిన వేడుకలు మరియు సేవా కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలు:**

సేవా కార్యక్రమాలు: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైయస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

పంపిణీ మరియు శిబిరాలు: ఈ వేడుకల సందర్భంగా పార్టీ కార్యాలయంలో పేద ప్రజలకు దుప్పట్లు, పుస్తకాలు పంపిణీ



చేశారు. అలాగే ప్రత్యేకంగా రక్తదాన శిబిరం మరియు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

నాయకుల భాగస్వామ్యం: ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకుని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సంధ్యారాణి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ప్రజల రక్షణ కోసం ప్రభుత్వం యంత్రాంగాన్ని పూర్తిగా అప్రమత్తం చేసింది. ఈ విపత్కర పరిస్థితులపై రాష్ట్ర మంత్రి సంధ్యారాణి అధికారులతో సమీక్ష నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల కారణంగా రోడ్లపై చెట్లు కూలిపోయే ప్రమాదం ఉండటంతో పాటు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ వర్షాకాలంలో ప్రాణనష్టం జరగకుండా




ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు **పాటించవలసిన ముఖ్యమైన జాగ్రత్తలు:**

?సురక్షిత ప్రాంతాలు: ఎవరూ కూడా చెట్ల కింద, కొండల సమీప ప్రాంతాల్లో లేదా భారీ హోర్డింగ్స్‌కు దగ్గరగా నిలబడకూడదని స్పష్టం చేశారు.

ప్రయాణాలు & వాగులు: ప్రయాణ సమయాల్లో లేదా ఉప్పొంగి ప్రవహించే వాగులు, వంకలు దాటే సందర్భాలలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలని కోరారు.మత్స్యకారులకు హెచ్చరిక: ప్రస్తుత ప్రతకూల వాతావరణ పరిస్థితులు, సముద్రంలో అల్లకల్లోల వాతావరణం దృష్ట్యా మత్స్యకారులు ఎవరూ కూడా వేట నిమిత్తం సముద్రంలోకి వెళ్లవద్దని కఠినంగా సూచించారు.

## మనం ఆరాధించే దేవుడికి, దేవాలయాలకు అగౌరవం కలిగితే గౌరవాన్ని కాపాడటమే నిజమైన భక్తి... ఎవరి అస్తిత్వాన్ని వారు రక్షించుకుంటూ ఇతరుల అస్తిత్వాన్ని రక్షించడముతోనే వసుదైవ కుటుంబకము సాధ్యం...

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

జగిత్యాల జిల్లా రాయికల్ లో ఘనంగా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర.. లక్ష్మీ పద్మావతి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర ఆలయ అర్చకులు తిరునగరి వేణుగోపాలాచార్య, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, బోడ్డం శ్రీకాంత్ రెడ్డి, కాశవేని రాజేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, బెజ్జారపు నరేందర్, ఉప్పుల చారి, ఎద్దండి రమేష్ రెడ్డి ల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని,ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరుగాలనీ, దేశద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం, ధర్మపాలకులు రక్షించబడాలని, శ్రీరామ తత్వం నామము ద్వారా దేశానికి ధర్మానికి రక్షణ కై కొనసాగుతున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర ఆలయంకు చేరుకోవడం అదృష్టమని అన్నారు. మనం ఆరాధించే దేవుడికి, దేవాలయాలకు అగౌరవం కలిగితే గౌరవాన్ని కాపాడటమే నిజమైన భక్తని, ఎవరి అస్తిత్వాన్ని వారు రక్షించుకుంటూ ఇతరుల అస్తిత్వాన్ని రక్షించడముతోనే వసుదైవ కుటుంబకము సాధ్యమని అన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి, కలశంలో శ్రీరామ అనిపిస్తూ అక్షింతలు



వేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం పీజీఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు రద్దు..-జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

పల్నాడు జిల్లాలో ఈ నెల 14న జిల్లాలో నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు.

సోమవారం వినాయక చవితి పర్వదినం కారణంగా ప్రభుత్వ సెలవు కావడం తో జిల్లాలో పీజీఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేయడం జరుగు తుందన్నారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని కోరారు.

అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు. అదేవిధంగా అర్జీదారులు తమ సమస్యలను ఆన్ లైన్ లో Meekosam. ap.gov.in వెబ్సైట్ నందు తమ అర్జీలు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## జగిత్యాల లో ఐటి హాబ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ అసెంబ్లీలో మాట్లాడిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి..కరీంనగర్ నిజామాబాద్ సిద్దిపేట ఐటీ హబ్ లను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలి..ఐటీ హబ్ వల్ల ఐటీ విద్యార్థులకు నిరుద్యోగులకు చాలా ఉపయోగంగా ఉంటుందని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

ఉత్తర తెలంగాణ లో జగిత్యాల ముఖ్యమైన ప్రాంతం అని ఐటీ హబ్ ఏర్పాటు వల్ల నిరుద్యోగులు అందరికీ



చాలా ఉపయోగం గా ఉంటుంది.

గత ప్రభుత్వంలో ఐటీ మంత్రిని జగిత్యాల లో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి అని కోరడం జరిగింది.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు శ్రీదర్ బాబు మంత్రి గా ఉన్నపుడు

జె ఎన్ టి యు కళాశాల,బాసర ఐఐటీ వచ్చాయని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి అని సభా వేదికగా మంత్రివర్యులు శ్రీదర్ బాబు ని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కోరారు

## రాయికల్లో జోగ మీనయ్య సార్. మృతి పట్ల సంతాప తెలిపిన ఐ హెచ్ ఆర్ పి సి జిల్లా అధ్యక్షుడు ఆడపు రాజమౌళి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో జోగ మీనయ్య సార్ రిటైర్మెంట్ మృతి చెందాడు అతను మృతి పట్ల ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి సంతాపం తెలిపారు రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో రోజుల నుండి ఇక్కడ పాఠశాలలో పనిచేస్తుండని ఎంతో సౌమ్యుడు అని ఆయన అన్నారు ఆయన మృతి పట్ల రాయికల్, రిటైర్ ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు సార్, మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి రాయికల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్,మాజీ సర్పంచ్ ఏద్దశీడి భూమరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడుగన్నవరం ప్రభాకర్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, సురకంటి రాజిరెడ్డి ఆయన మరణం పట్ల సంతాపం తెలిపి ఆయన ఆత్మ శాంతి చేకూరాలని కోరారు



## జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌కు లక్కీ బాయ్ గణేష్ ఆగమన ఆహ్వాన పత్రిక

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి గణేష్ నగర్‌లో లక్కీ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గణేష్ అగమన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరుతూ జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌కు లక్కీ బాయ్స్ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఆహ్వానం సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించాలని



అన్నారు. యువత ఐక్యంగా ముందుకు వచ్చి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు,శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో లక్కీ బాయ్స్ సభ్యులు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి గణపతి ప్రతిమలను పూజిద్దాం




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

వినాయక చవితి పండగ సందర్భంగా వేల్పూర్ మండలంలోని పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేశారు. పిఓపి గణపతులు వద్దు మట్టి గణపతులే ముద్దు అంటూ పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టితో గణపతులు తయారుచేసి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. మట్టి గణపతి ప్రతిమలతో పర్యావరణానికి ఎలాంటి హాని కలగదని అవి సులభంగా నీటిలో కరిగిపోతాయన్నారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మట్టి ప్రతిమలను పూజించి ప్రకృతిని మనం అందరం రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం,సెప్టెంబర్,13, 2026
www.trinetnews.com

## బెస్ట్ మ్యూజిక్ టీచర్‌గా సునీతకు ఘన సత్కారం.. అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

బాపట్ల జిల్లాలో సంగీత రంగంలో సేవలు అందిస్తున్న ఒక ఉపాధ్యాయురాల్ని అరుదైన గౌరవం వరించింది. వేటపాలెం జెడ్పీ హైస్కూల్‌లో మ్యూజిక్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. సునీతను జిల్లా విద్యాశాఖ 'బాపట్ల జిల్లా బెస్ట్ మ్యూజిక్ టీచర్'గా అధికారికంగా ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో పాఠశాలలో ఆమెను ఘనంగా సత్కరించారు.

**ఈ అభినందన సత్కార వేడుకకు సంబంధించిన ముఖ్యమైన వివరాలు:**

ఘన సత్కారం: బాపట్ల జిల్లా బెస్ట్ మ్యూజిక్ టీచర్‌గా ఎంపికైన ఎం. సునీతను వేటపాలెం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం, తోటి ఉపాధ్యాయులు శుక్రవారం పాఠశాలలో అత్యంత ఘనంగా సత్కరించారు.

**అభినందనల వెల్లువ**: ఉపాధ్యాయురాలి ప్రతిభను గుర్తించి జిల్లా స్థాయి పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల పాఠశాల



ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

పువ్వులు, బహుమతులు అందజేత: ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెకు పూలమాలలు, బొకేలు మరియు ప్రత్యేక బహుమతులు అందజేసి ఘనంగా అభినందనలు తెలిపారు.

## తపస్ సంస్కృతిక విభాగ కన్వీనర్ ఎలిగేటి రాజేంద్రప్రసాద్ కు సన్మానం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక వర్గ సమావేశంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ ఎలిగేటి రాజేంద్రప్రసాద్ ని వారుసంఘానికి చేసిన సేవలను గుర్తించి నవంబర్ లోపదవి విరమణ పొందుతున్న సందర్భంలో......

రాష్ట్ర శాఖచే చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఎబిఆర్ యస్ యం సంఘటన మంత్రి మహేంద్ర కపూర్,ఆర్.యస్.యస్ప్రాంతకార్యవాహకాచం.రమేశ్, తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల.రాజశేఖర్, సంఘటనా మంత్రి హన్మంతరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.పెంటయ్య,బి.దేవయ్య,యస్ మల్హాల్ రావు,సేవా విభాగం కో.కన్వీనర్ చెరుకు మహేశ్వర శర్మ,అందె శివప్రసాద్ ,జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు

## టీచర్ల ఎంపికలో అక్రమాలు.. మంత్రి నారా లోకేశ్‌పై తీవ్ర విమర్శలు మరియు ఆరోపణలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

రాష్ట్రంలో ఉపాధ్యాయుల (టీచర్ల) ఎంపిక ప్రక్రియ తీవ్ర వివాదాస్పదమవుతోంది. ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను లక్ష్యంగా చేసుకుని టీచర్ల ఎంపికలో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.ఈ వివాదానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు మరియు విమర్శల వివరాలు:

నకిలీ సర్టిఫికెట్ల ఆరోపణలు: క్రీడా కోటాలో నకిలీ సర్టిఫికెట్లు, అలాగే నకిలీ కుల ధృవీకరణ పత్రాలను ఉపయోగించే కొందరు ఉద్యోగాలు పొందారని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో పాటు ఆయన పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు.

సమాధానం ఇవ్వని వైనం: ఈ అక్రమాల ఆరోపణలపై మంత్రి లోకేశ్ గానీ, ఇతర టీడీపీ నేతలు గానీ ఎక్కడా సరైన సమాధానాలు చెప్పలేకపోతున్నారని రాజకీయ



విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

చంద్రబాబు నాయుడి అనుభవరాహిత్యం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవరాహిత్యం వల్లనే ఈ స్థాయిలో స్కామ్‌లు, లోపాలు జరుగుతున్నాయని ప్రతిపక్షాలు మరియు విశ్లేషకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా లేకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## అచ్చంపేట ఎస్‌బిఐ ఏటీఎంలో అగ్నిప్రమాదం..
## సకాలంలో స్పందించి పెను ప్రమాదాన్ని తప్పించిన స్థానికులు




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

పలనాడు జిల్లాలో జరిగిన ఒక అగ్నిప్రమాద ఘటన తీవ్ర కలకలం రేపింది. అచ్చంపేటలోని ఎస్‌బీఐ ఏటీఎంలో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో స్థానికంగా ఉత్కంఠ నెలకొంది.

ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు మరియు జరిగిన పరిణామాలు ఇలా ఉన్నాయి:

**షార్ట్ సర్క్యూట్ ప్రభావం**: అచ్చంపేటలోని ఎస్‌బీఐ ఏటీఎంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో ఒక్కసారిగా దట్టమైన పొగలు చుట్టుపక్కల ప్రాంతానికి దట్టంగా వ్యాపించాయి.

భయాందోళనలో వ్యాపారులు: ఏటీఎమ్ నుంచి దట్టమైన పొగలు రావడాన్ని గమనించిన ఏటీఎమ్‌కు ఇరువైపులా ఉన్న వస్త్ర దుకాణాల వ్యాపారులు, స్థానికులు తీవ్రంగా బెంబేలెత్తిపోయారు.

సకాలంలో స్పందన: ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా స్థానికులు అప్రమత్తమై వెంటనే స్పందించారు. వారి సహాయంతో ఏటీఎమ్‌కు సంబంధించిన విద్యుత్ సరఫరాను సకాలంలో నిలిపివేశారు.

తప్పిన పెను ప్రమాదం: సకాలంలో విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో మంటలు మరింత వ్యాపించకుండా ఆగిపోయాయి, దీంతో ఒక పెద్ద ప్రమాదం తృటిలో తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## భారీ వర్షాలకు కొట్టుకుపోయిన తాత్కాలిక వంతెన: 15 గ్రామాలకు నిలిచిన రాకపోకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. పలు ప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతుండటంతోవాగులు,వంకలుపొంగిప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా అల్లూరి జిల్లాలో ఏకధాటిగా కురుస్తున్న కుంభవృష్టికి ఒక తాత్కాలిక వంతెన పూర్తిగా కొట్టుకుపోయింది.

**ఈ ఘటనకు సంబంధించిన ముఖ్యమైన వివరాలు:**

జీకే వీధి మండలంలోని చిన్నగంగవరం గ్రామం సమీపంలో ఈ తాత్కాలిక వంతెన కొట్టుకుపోయింది.

ఈ వంతెన కూలిపోవడంతో ఆ ప్రాంతంలోని దాదాపు 15 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

గతంలో 2024లో అసలు వంతెన కొట్టుకుపోయిన తర్వాతే ప్రత్యామ్నాయంగా ఈ తాత్కాలిక వంతెనను ఏర్పాటు



చేశారు.?రాకపోకలు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానిక గిరిజనులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి అక్కడ నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## ప్రియుడితో కలిసి తల్లిని హత్య చేసిన కూతురు.. పొన్నూరులో సంచలనం!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

గుంటూరు జిల్లా పొన్నూరులో తీవ్ర కలకలం రేపిన దారుణ ఘటన వెలుగు చూసింది. కన్న పేగు బంధాన్ని మరచి, కన్నతల్లిని కూతురే తన ప్రియుడితో కలిసి పొట్టనబెట్టుకున్న ఉదంతం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

ఈ భయానక ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

**ఘటన వివరాలు**: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని క్యాబిన్ పేటకు చెందిన ఈపూరి లక్ష్మి (45) తన కూతురు పుష్పలతతో కలిసి 8వ వార్డులో నివాసం ఉంటున్నారు. శనివారం తెల్లవారుజామున ఆమె అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది.

హత్యకు ప్రధాన కారణం: కొంతకాలంగా పుష్పలత.. రాజా అనే వ్యక్తితో సన్నిహితంగా ఉంటున్నట్లు బంధువులు చెబుతున్నారు. అయితే, ఇటీవల లక్ష్మి




తన బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోగా, ఆ డబ్బులు తనకు ఇవ్వాలని కూతురు పుష్పలత తల్లిని డిమాండ్ చేసింది. ఈ నగదు, ఆర్థిక విషయాల వివాదం కారణంగానే తల్లికూతుళ్ల మధ్య గొడవ జరిగి, ఈ హత్యకు దారితీసినట్లు బంధువులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

మృతురాలి కుటుంబ నేపథ్యం: లక్ష్మికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అయితే ఆరు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె కుమారుడు మృతి చెందాడు. ప్రస్తుతం కూతురు పుష్పలత ప్రైవేట్ ఆసుపత్రిలో స్వీపర్‌గా పనిచేస్తోంది. కుటుంబ కలహాల కారణంగా ఆమె ఒంటరిగా ఉంటోంది.

పోలీసుల దర్యాప్తు: తల్లి అనారోగ్యంతో చనిపోయిందని కూతురు నమ్మించే ప్రయత్నం చేయగా, ఆరోగ్యంగా ఉండే లక్ష్మి అకస్మాత్తుగా మరణించడంపై బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. నిందితులు పరారీలో ఉండగా, మృతురాలి కుమార్తెతో పాటు ఆమె ప్రియుడిని, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. పోస్టుమార్టం నివేదిక వస్తే పూర్తి నిజాలు బయటపడతాయని పోలీసులు తెలిపారు.

## స్థానిక ఎన్నికల వేళ సీట్ల సర్దుబాటుపై ఉత్కంఠ.. జనసేన కీలక డిమాండ్లు ఇవే!



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కడంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సరిగ్గా ఈ నెల చివరి నాటికి స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉండటంతో, అధికార కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సీట్ల సర్దుబాటు ప్రక్రియ అత్యంత వేగవంతమైంది. క్షేత్రస్థాయిలో పట్టుకోసం అన్ని పార్టీలు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి.

ఈ తాజా రాజకీయ పరిణామాలు మరియు జనసేన పార్టీ అడుగుల వెనుక ఉన్న **ముఖ్యమైన డిమాండ్లు:**

గత ఫార్ములాకు స్వస్తి: గతంలో జరిగిన 2024 అసెంబ్లీ ఎన్నికల నాటి సీట్ల సర్దుబాటు ఫార్ములాలను ఈసారి స్థానిక ఎన్నికల్లో యథావిధిగా అమలు చేయవద్దని జనసేన పార్టీ గట్టిగా పట్టుబడుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ప్రాధాన్యత ప్రాతిపదికన కేటాయింపులు: కేవలం కాగితాలపై ఉండే అంకెలు లేదా గత సమీకరణాల ఆధారంగా కాకుండా, ప్రస్తుత పరిస్థితులలో క్షేత్రస్థాయిలో పార్టీకి ఉన్న నిజమైన బలం, ప్రజా మద్దతు ఆధారంగానే సీట్లు కేటాయించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేసినట్లు సమాచారం.

**కీలక నగరాలపై ప్రత్యేక దృష్టి:** రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక కార్పొరేషన్లైన విజయవాడ, తిరుపతి, ఒంగోలు, కాకినాడ వంటి ప్రధాన మేయర్ స్థానాలతో పాటు పలు ముఖ్యమైన మున్సిపాలిటీలపై జనసేన పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థుల గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తగు ప్రాధాన్యత ఇవ్వాలని కూటమి పెద్దల ముందు స్పష్టమైన డిమాండ్లు ఉంచినట్లు తెలుస్తోంది.

## టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను కలసిన ఆలూరు కాపునాడు అధ్యక్షుడు కటారి కొండ వెంకటేశ్వర్లు.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

ఆలూరుమండలం పరిధిలోని మొలగవల్లి గ్రామానికి చెందిన ఆలూరు నియోజకవర్గం కాపునాడు అధ్యక్షుడు డీలర్ కటారకొండ వెంకటేశ్వర్లు మంగళగిరిలో టిడిపి జాతీయ కార్యదర్శి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కటారి కొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూఆలూరునియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి తెలియజేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మంత్రి నారా లోకేష్తో



మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లో కాపులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు కాపులను ఆదుకొని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి సహాయ సహకారాలు అందించాలని ఆయన మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకుడికి అండగా ఉండి పార్టీని బలోపేతం చేయండి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలియజేశారు అన్నారు. మంత్రి హామీ ఇవ్వడంతో ఇక ఆలూరు నియోజకవర్గంలోకాపునాడుబలం పుంజుకుంటుందని కాపునాడు ఒక ప్రత్యేకత సంతరించుకుంటుందని అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సంతృప్తి వ్యక్తం చేశారు. కావున ఆలూరు నియోజకవర్గంలోని కాపునాడు నాయకులు, కార్యకర్తలు మనోధైర్యంతో ముందుకు సాగి పార్టీ బలోపేతానికి కాపునాడు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలియజేశారు.

## కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సెప్టెంబర్ 12, 2026న స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం ఏడు గంటలకు నుండి సుమారు గంట సమయం పాటు స్టేడియంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్టేడియంలోపల నలువైపులా ఉన్నటువంటి విస్తరాకులు, వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ బాటిల్స్, ఐస్ క్రీమ్ కప్స్,వివిధ రకాల పేపర్ ప్లేట్స్, చాక్లెట్ పేపర్స్ మొదలగు వాటన్నింటినీ సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం సందర్భంగా వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు



నామిరెడ్డి వెంకటరెడ్డి మరియు ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్ మాట్లాడుతూ........ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ప్రతి రెండవ శనివారము ఎన్టీఆర్ స్టేడియంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమము చేపడుతుంది. అందులో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం వాకర్స్ మిత్రుల సహకారంతో చేపట్టడం జరిగినది. మా కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆరోగ్య రక్షణ ధ్యేయంగా కాకుండా పరిసరాల పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అదేవిధంగా ఈరోజు వివిధ రకాల చెట్లకు మునిసిపల్ వాటర్ ట్యాంకర్ సహకారముతో నీరు పోయడం జరిగినది. స్టేడియంలో వివిధ రకాల వ్యక్తులు పంచాయతీల కోసము వచ్చే సందర్భంలో వాటర్ బాటిల్స్, విస్తరాకులు, కూల్ డ్రింక్స్ బాటిల్స్, మొదలగు వాటిని ఇష్టం వచ్చిన రీతిగా పారవేస్తున్నారు. పిల్లలు మరియు గేమ్స్ కోసం వచ్చే యువత ఐస్ క్రీమ్స్ లాంటివి తిని పారవేస్తున్నారు. వీరందరికీ మా సూచన ఏమంటే ఈ గ్రౌండ్ మన అందరిదీ, కావున దీనిని పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత కూడా మనదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ పెద్దలు వినోద్ కుమార్ కూడా పాల్గొని, తమ వంతు సహకారాన్ని అందించారు.

ఇంకనూ ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, శ్రీహరి, వెంకన్న, మహేందర్ రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బిక్షం, రాంబాబు,రాజన్న,దేవేందర్ రెడ్డి,రామకృష్ణ రావు, శ్రీనివాస్,ఎంఎస్ రెడ్డి, రవీందర్, లక్ష్మీనారాయణ, ఐలేష్, ఉపేందర్, మల్లయ్య, దామోదర్ రెడ్డి, బి. రాజు, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, దామోదర్, రామకృష్ణ,తోలం వెంకటేశ్వర్లు,పగడయ్య, నాగేశ్వరరావు, నాగరాజు, రాధాకృష్ణ, నేరెళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎడ్ల అశోక్ ఎంపిక

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్యభట్ట హై స్కూల్‌లో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎడ్ల అశోక్ ను తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు.

గత 15 సంవత్సరాలుగా ప్రైవేట్ విద్యారంగంలో గణిత శాస్త్రాన్ని బోధిస్తూ అశోక్ ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు. ముఖ్యంగా విద్యార్థులు ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా కృషి చేయడంతో పాటు, వారిలోని సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసి అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు.

గణితాన్ని సులభమైన పద్ధతుల్లో బోధిస్తూ విద్యార్థుల్లో



ఆసక్తిని పెంపొందించిన అశోక్, ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

అవార్డు స్వీకరించిన ఎడ్ల అశోక్ మాట్లాడుతూ, విద్యారంగంలో తాను చేస్తున్న కృషిని గుర్తించి అవార్డు అందించిన తొర్రూరు లయన్స్ క్లబ్ సభ్యులకు, తనను ఈ అవార్డుకు నామినేట్ చేసిన




ఆర్యభట్ట పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల విద్యాభివృద్ధి, ఉన్నత భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని అశోక్ తెలిపారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం,సెప్టెంబర్,13, 2026

www.trinetnews.com

## జగిత్యాల లో ఐటి హబ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ అసెంబ్లీలో మాట్లాడిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి..కరీంనగర్ నిజామాబాద్ సిద్దిపేట ఐటీ హబ్ లను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలి..
ఐటీ హబ్ వల్ల ఐటీ విద్యార్థులకు నిరుద్యోగులకు చాలా ఉపయోగంగా ఉంటుందని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.
ఉత్తర తెలంగాణ లో జగిత్యాల ముఖ్యమైన ప్రాంతం అని ఐటీ హబ్ ఏర్పాటు వల్ల నిరుద్యోగులు అందరికీ చాలా ఉపయోగం గా ఉంటుంది.
గత ప్రభుత్వంలో ఐటీ మంత్రిని జగిత్యాల లో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి అని కోరడం జరిగింది.
వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు శ్రీదర్ బాబు మంత్రి గా ఉన్నపుడు జె ఎన్ టి యు కళాశాల,బాసర ఐఐటీ వచ్చాయని అన్నారు.జగిత్యాల



జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి అని సభా వేదికగా మంత్రివర్యులు శ్రీదర్ బాబు ని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కోరారు.

## పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**-వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి**
**-అత్యవసర సేవలకు దారి వదలాలి**
**-అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

వినాయక చవితి, దేవీ నవరాత్రుల సందర్భంగా జిల్లా ప్రజలకు, మీడియా, పత్రికా మిత్రులకు అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. మండపాల వద్ద యువత జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ వైర్ల సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వినాయక మండపాలను రోడ్డుకు ఒకవైపు ఏర్పాటు చేసి, అంబులెన్స్ తదితర అత్యవసర వాహనాలు వెళ్లేందుకు దారి వదలాలని సతీష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. సీనియర్ సిటిజన్లు, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు, రోగులకు ఇబ్బంది కలగకుండా డీజే, సౌండ్ బాక్సుల ధ్వని తక్కువ ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. యువతకు మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, పోలీసు అధికారులు తగిన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## దళితుల పట్ల కెసిఆర్ ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలి.పిసిసి స్పోక్స్ పర్సన్ జగిత్యాల మీడియా ఇన్చార్జ్ కమలాకర్.





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య తో కలిసి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా స్పీకర్నిఅగౌరపరిచేవిధంగావ్యాఖ్యలు చేయడం,దళితుల పట్ల బిఆర్ఎస్ వారికి ఉన్న చిన్న చూపు తెలుస్తుందని,దాన్ని సహించని దళిత సమాజం కెసిఆర్ ఫామ్ హౌస్ ను చావు దప్పుతో ముట్టడించే ప్రయత్నం చేస్తే వారు వెళ్ళిన ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దళితులను అవమానించడమేనని ఇలాంటి సిగ్గుమాలిన పనులు చేస్తున్న కేసీఆర్, కేటీఆర్,బిఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల.వాణి శ్రీనివాస్,పిసిసిసభ్యులు గిరి నాగభూషణం,కొత్తమోహన్, పిసీసీ సెక్రెటరీ బండ శంకర్,పిసిసి సేవాదళ్ సెక్రటరీ బోగోజీ.ముఖేష్ కన్నా,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మన్సూర్ అలీ, బలుస సాయి తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ విశాలాంధ్ర విలేకర్ పై దురుసుగా ప్రవర్తించిన అర్బన్ సిఐ పై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఆలూరు ఏపీయూడబ్ల్యూజే.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

ఆలూరు పత్తికొండ విశాలాంధ్ర విలేఖరి నాగరాజు పట్ల దురుసుగా వ్యవహరించిన అర్బన్ సీఐ జయ్యన్నపై చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కోరుతూ ఆలూరు పోలీస్ స్టేషన్లో విలేకరులు వినతిపత్రం సమర్పించారు.
పత్తికొండ విశాలాంధ్ర విలేఖరి గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు పట్ల అర్బన్ సీఐ జయన్న దురుసుగా, అనుచితంగా వ్యవహరించినట్లు మా దృష్టికి వచ్చింది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుల పట్ల పోలీసు అధికారులు గౌరవప్రదంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.
విలేఖరి నాగరాజు పట్ల జరిగిన ఈ వ్యవహారంపై పాత్రికేయ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యుడైన అర్బన్ సీఐ జయన్నపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సస్పెండ్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే ఆలూరు శాఖ తరఫున డిమాండ్ చేస్తున్నాము.అలాగే, భవిష్యత్తులో పాత్రికేయులు తమ



విధులను స్వేచ్ఛగా, భయాందోళనలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన రక్షణ, సహకారం అందించాలని కోరుతున్నాము.కావున ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఆలూరు పాత్రికేయులు పాల్గొన్నారు.

## పేటలో మహిళపై హత్యాయత్నంసకాలంలో స్పందించిన పోలీసులు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

చిలకలూరిపేటలో జరిగిన ఓ హత్యాయత్నంసమాచారం అందుకున్న వెంటనే అర్బన్ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, తీవ్ర గాయాలపాలైన బాధితురాలిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ రమేష్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని బాధితురాలిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ దాడి ఎలా జరిగింది, దీని వెనుక ఉన్న కారణాలు ఏంటి అనే దానిపై ఆయన అన్ని కోణాల్లో దర్యాప్తును చేశారు. కాగా, బాధితురాలికి ప్రస్తుతం ఎటువంటి ప్రాణహాని లేదని వైద్యులు స్పష్టం చేశారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఆలూరు లో ఘనంగా సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి వేడుకలు సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. సీపీఎం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

ఆలూరు.సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా, దేశంలోని కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ వర్ధంతి సందర్భంగా ఆలూరు మండలంలోని జ్యోతిబసు భవన్లో ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజిబాబు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే పి నారాయణస్వామి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ ప్రాంతీయ కార్యదర్శి మైనా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజిబాబు, సిపిఎం పార్టీ నాయకులు షాకీర్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి తన జీవితాన్ని సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక సమానత్వం కోసం అంకితం చేశారని అన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, దేశ రాజకీయాల్లో వామపక్ష ఉద్యమానికి బలమైన



నాయకత్వాన్ని అందించారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పార్లమెంటులోనూ, ప్రజా ఉద్యమాల్లోనూ ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. కార్మికులు, రైతులు, విద్యార్థులు, మహిళలు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశంలో పెరుగుతున్న మతతత్వం, అసమానతలు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటాలను బలోపేతం చేయడమే సీతారాం ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, వామపక్ష ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కృష్ణ, రైతు సంఘం నాయకులు ఈరన్న, డివైఎఫ్ఐ నాయకులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ శ్రీరాము, సుధాకర్, కవి రాజు, తదితర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని సీతారాం ఏచూరికి ఘన నివాళు లర్పించారు.

## అమృత్ 2.0లో భాగంగా 250 డీఐ కె9 పైప్‌లైన్ పనులకు శ్రీకారం టిడ్కో కాంప్లెక్స్‌కు స్వచ్ఛమైన కృష్ణా జలాలు

**అమృత్ 2.0లో భాగంగా 250 డీఐ కె9 పైప్‌లైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

జగ్గయ్యపేట పట్టణంలో అమృత్ 2.0 ప్రాజెక్టులో భాగంగా టిడ్కో హౌస్ కాంప్లెక్స్‌లో నివసిస్తున్న ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన 250 డీఐ కె9 పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శ్రీకారం చుట్టారు.
టిడ్కో హౌస్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి బలుసుపాడు జంక్షన్ క్రాస్ రోడ్ వరకు చేపట్టనున్న 250 డీఐ కె9 పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి, సంబంధిత అధికారులను పనుల వివరాలు, ప్రస్తుత పురోగతి, పూర్తి చేయాల్సిన పనులపై అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమృత్ 2.0 ప్రాజెక్టులో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో తాగునీటి సౌకర్యాలను మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కృష్ణా నది నుంచి లభించే నీటిని పంపు హౌస్ ద్వారా శుద్ధి చేసి, 250 డీఐ కె9 పైప్‌లైన్ ద్వారా టిడ్కో హౌస్ కాంప్లెక్స్‌కు సరఫరా చేయడం ద్వారా అక్కడ నివసిస్తున్న కుటుంబాలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని తెలిపారు.
ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ముఖ్యంగా తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పైప్‌లైన్ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి వి వి డి



ప్రసాద్, కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు, మాజీ కౌన్సిలర్ మారేపల్లి శౌరి, కారం శ్రీను, షేక్ మోసిన్ మరియు సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీని జగన్.. అవినీతి పర్సంటేజ్ కమిషన్ గా మార్చాడు : ప్రత్తిపాటి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

**- ఏపీపీఎస్సీ అక్రమాలపై సిట్ నివేదికలు.. హైకోర్టు తీర్పులపై జగన్ మౌనం ఉద్దేశపూర్వకమా..లేక అర్థాంగీకారమా? : ప్రత్తిపాటి**
**- అనర్హులతో ప్రశ్న పత్రాల మూల్యాంకనం చేయించిన అధికారులపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? : ప్రత్తిపాటి**
**- ఎలాంటి అర్హతలు లేని రెండు ప్రైవేట్ ఏజెన్సీలకు వాల్యూయేషన్ బాధ్యతలు అప్పగించినా నాడు జగన్ నోరెత్తలేదు : ప్రత్తిపాటి**
**- ఏపీపీఎస్సీ అక్రమాల బాగోతాన్ని బయటపెట్టిన సిట్ నివేదికపై నోరెత్తని జగన్.. ఏ ముఖం పెట్టుకొని పారదర్శక మెగా డీఎస్సీని తప్పపడుతున్నాడు? : ప్రత్తిపాటి**

"కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించిన మెగా డీఎస్సీపై అదేపనిగా బురదజల్లుతున్న జగన్.. తన హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ అక్రమాలపై ఎందుకు నోరెత్తడం లేదు? ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను జగన్.. అవినీతి పర్సంటేజ్ కమిషన్ సర్వీస్ గా మార్చాడు. ఏపీపీఎస్సీ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన డిజిటల్ వాల్యూయేషన్ పై జగన్ ఎందుకు స్పందించడం లేదు? ఎలాంటి అర్హతలు లేని రెండు ప్రైవేట్ ఏజెన్సీలకు వాల్యూయేషన్ బాధ్యతలు అప్పగించిన అధికారులపై నాడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న



జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? ప్రశ్నపత్రాల మూల్యాంకనానికి ఎంపిక చేసిన 450కి పైగా ప్రొఫెసర్లను కాదని, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, సెక్యూరిటీ గార్డులు, క్లర్క్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో గ్రూప్-1 పత్రాల మూల్యాంకనం చేయించడం ఎంత తప్పో జగన్ కు తెలియదా? ఏపీపీఎస్సీ పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూముల నుంచి హాయ్ ల్యాండ్ కు తరలించి ఏకంగా 82 రోజుల పాటు మూల్యాంకనం చేయడంలో తన ప్రమేయం లేదని జగన్ చెప్పగలడా? ఒకటీ.. రెండూ కాదు.. 48వేల ఓఎమ్ఆర్ షీట్లు పునర్ ముద్రించడం అనేది తప్పుడు పని కాదా? ఏపీపీఎస్సీ అక్రమాలపై సిట్ నివేదికలు, హైకోర్టు తీర్పులపై జగన్ మౌనం.. ఉద్దేశపూర్వకమా లేక అర్థాంగీకారమా? వైసీపీ ప్రభుత్వంలో ఏపీపీఎస్సీ ఛైర్మన్ సహా, ఇతర సభ్యులందరూ ఆనాడు అడ్డగోలుగా అనైతిక చర్యలకు పాల్పడ్డారు. ఒక్కొక్కరు లక్షల జీతాలు తీసుకుంటూ కూడా, భత్యాల కోసం తప్పుడు బిల్లులు పెట్టి, ప్రభుత్వ సొమ్మును దిగమింగినా ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? తన కమీషన్లు తనకు ముట్టచెబుతున్నారనే జగన్.. వారిని చూసీచూడనట్టు వదిలేశాడు. ఏపీపీఎస్సీ అక్రమాలను కప్పిపుచ్చే క్రమంలో నాడు గౌతమ్ సవాంగ్ ఏకంగా అబద్దాలతో న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించారు. ఈ అంశాలేవీ తమకు తెలియవన్నట్టు.. తమకేమీ సంబంధం లేదన్నట్టు జగన్, వైసీపీనేతలు సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వంపై నిందలేస్తున్నారు. అత్యంత నిబద్ధత, నిజాయితీలతో 16,400 ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ లపై బురదజల్లుతున్నారు. తన పాలనలో జరిగిన ఏపీపీఎస్సీ అక్రమాలపై స్పందించలేని అసమర్థుడు.. ఏ ముఖం పెట్టుకొని మెగా డీఎస్సీని తప్పుపడుతున్నాడు. " అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ఒక ప్రకటనలో నిలదీశారు.

## గాజుల అభినవ్ రాజ్ సంస్కరణ సభలో పాల్గొన్న దేవరకొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు గారి తమ్ముడు గాజుల రాజేష్ గారి కుమారుడు గాజుల అభినవ్ రాజ్ సంస్కరణ సభలో దేవరకొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, కొండమల్లెపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గాజుల అభినవ్ రాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీవీఎన్ రెడ్డి మాట్లాడుతూ గాజుల అభినవ్ రాజ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. చిన్న వయసులోనే ఆయన మృతి చెందడం కుటుంబ సభ్యులు బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు.అభినవ్ రాజ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీల రవికుమార్, కౌన్సిలర్ పొట్ట మధు, బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు ఎండీ జనీబాబ, సోషల్ మీడియా కన్వీనర్ వాజిద్ పాషా,వెంకటయ్య, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# వినాయక చవితి నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా డీజేలు ఏర్పాటుచేయరాదు..ఎడ్లపాడు పోలీసులు..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
ఎడ్లపాడు మండల పరిధిలో వినాయక చవితి పండుగ నిమజ్జనకార్యక్రమాలను ప్రశాంతంగా,సురక్షితంగా నిర్వహించేందుకు ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు మరియు యువత పోలీసులకు సహకరించాలని ఎడ్లపాడు పోలీసులు విజ్ఞప్తి చేశారు.
నిమజ్జనం సందర్భంగా డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయడం పూర్తిగానిషేధించబడినది. ప్రజలకు,వృద్ధులకు, చిన్నారులకు మరియు ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్ద కాలుష్యం సృష్టించరాదు.
నిమజ్జన కార్యక్రమాలలో ఎటువంటిఅవాంఛనీయ



సంఘటనలు జరగకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. నిమజ్జనానికి వెళ్లే మార్గాలలో ట్రాఫిక్‌కు అంతరాయంకలగకుండా, పోలీసుల సూచనలు మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.
నిషేధాలనుఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేసినా, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా సంబంధిత వ్యక్తులు మరియు నిర్వాహకులపై చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయని ఎడ్లపాడు ఎస్ఐ శివరామకృష్ణ హెచ్చరించారు.
ప్రజలందరూశాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగనునిర్వహించుకుని పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# ఎర్రకాలువ ప్రక్షాళన పేరుతో లక్షల్లో ఎస్టిమేట్లు.... ఆ డబ్బంతా ఎటు పోతోంది?

**- గడప గడపకు ప్రజా పోరుబాట ఏడవ రోజు**
**- అధ్వానంగా మారిన ఎర్రకాలువ.. అడవిని తలపిస్తున్న దుస్థితి**
**- దోమలు, దుర్వాసనతో ప్రజలు అవస్థలు.. విషజ్వరాల బారిన పడుతున్న ప్రజలు**
**- కూటమి ప్రభుత్వం మూగనిద్ర వీడి ఎర్రకాలువను వెంటనే ప్రక్షాళన చేయాలి**
**- జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
ది: 12-09-2026, శనివారం ।ఉదయంజగ్గయ్యపేట పట్టణంలో గడప గడపకు ప్రజా పోరుబాట కార్యక్రమం ఏడవ రోజు కొనసాగింది. పట్టణంలోని 29, 30వ వార్డుల్లో వివాన్ స్కూల్ సమీపంలోని ఎర్రకాలువ కట్ట నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎర్రకాలువ దుస్థితిని పరిశీలించిన తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎర్రకాలువ పూర్తిగా అధ్వానంగా మారిందని, పెద్ద పెద్ద వృక్షాలు పెరిగి కాలువ మొత్తం అడవిని తలపించేలా తయారైందని అన్నారు. ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగునీటి ప్రవాహం నిలిచిపోయి పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వస్తోందని తెలిపారు.దాదాపు కిలోమీటరుకు పైగా ఉన్న ఎర్రకాలువ భయంకరమైన అడవి ప్రాంతంగా మారిపోయిందని, కాలువలో నీరు సక్రమంగా ప్రవహించకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.
దుర్వాసన, దోమల బెడదతో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు, విషజ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
ఎర్రకాలువ ప్రక్షాళన పేరుతో లక్షల్లో ఎస్టిమేట్లు.. డబ్బులు ఎటు పోతున్నాయి?
మున్సిపాలిటీలో జరిగే ప్రతి సమావేశంలో ఎర్రకాలువ ప్రక్షాళనకు సంబంధించి లక్షల రూపాయల అంచనాలు (ఎస్టిమేట్లు) వేస్తున్నారు. మరి ఆ నిధులు ఎక్కడికి వెళు తున్నాయి? ఏం అవుతున్నాయి? అని తన్నీరు నాగేశ్వరరావు ప్రశ్నించారు.
ప్రజల కళ్లముందే ఎర్రకాలువ ఇంత దారుణంగా తయారవుతుంటే పాలకులు, అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. ఎస్టిమేట్లు వేయడం కాదు.. పనులు చేసి ప్రజలకు ఫలితం చూపించాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మూగనిద్ర వీడి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా ఎర్రకాలువపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, పెద్ద పెద్ద వృక్షాలను తొలగించి, ఎర్రకాలువను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి నీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఎర్రకాలువ పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న



సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన అండగా నిలుస్తుందని, అవసరమైతే ప్రజల తరఫున మరింత బలంగా పోరాటం చేస్తామని తన్నీరు నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, వార్డు అధ్యక్షులు దార్ల ప్రసన్న, వార్డు నాయకులు నాగవరపు రామ్మూర్తి, నిమ్మ తోట రమేష్, తీగల బాలకృష్ణ, అనుములు శివ, నాగవరపు రాంప్రసాద్, వరకోటి ఏసుబాబు, కృష్ణం శెట్టి శీను, జనార్ధన్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే అమరావతి, పోలవరమే కాదు కీలకమైన సమస్యలు పరిష్కరించడం కూడా సీనియర్ న్యాయవాది కాసరగడ్డ నాగేశ్వరరావుచురకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
అభివృద్ధి అంటే అమరావతి పోలవరంల నిర్మాణమే కాదని లక్షలాది మంది పడుతున్న భూ సమస్యలను పరిష్కరించడం కూడా అని ప్రభుత్వం చేయవలసిన అత్యవసర కార్యమని అని తెలుసుకోవాలని సీనియర్ న్యాయవాది కాసర్గడ్డ నాగేశ్వరరావు చురకలంటించారు.
శనివారం జగ్గయ్యపేటలో ఎన్టీఆర్ సర్కిల్ లో ఇనాం బాధిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6 రోజు రిలే నిరాహార దీక్ష శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాసరగడ్డ మాట్లాడుతూ 2013లో చట్టం తెచ్చేంత వరకు దేవాదాయ శాఖ 43 రిజిస్టర్ లో లేని ఇనాం భూములను చేర్చి లక్షలాదిమంది భూ యజమాను లను బాధితులను చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
1956లో ఇనాం వివాదాలను పరిష్కరించిన ట్రిబ్యునల్ దేవాదాయశాఖ ఇనాం, సర్వీస్ ఇనామ్, విలేజ్ ఇనాంలకు స్పష్టమైన మార్గదర్శకాలు వచ్చిందని, తర్వాతనే సర్వీస్ ఇనాంధారులందరినీ రైతు వారి పట్టాలిచ్చి హక్కుదారులుగా చేసిందని వివరించారు. 1956 నుంచి 2013 వరకు సర్వీస్ ఇనాంలు దేవాదాయ శాఖ పరిధిలో లేవని తర్వాత చేర్చుకోవడం వల్ల సమస్య ఉత్పన్నమైందని చెప్పారు. 2013 చట్టాన్ని సవరించడం ద్వారా దేవాదాయ శాఖ చేసిన అన్యాయాన్ని సవరించవచ్చని, బాధితులకు న్యాయం చేయవచ్చని సూచించారు. రిలే నిరాహార దీక్షలను



ప్రారంభించిన పట్టణ సిపిఐ కార్యదర్శి, సీనియర్ న్యాయవాది జె శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞప్తులు చేయటం వల్ల ప్రభుత్వాలను కదిలించలేమని, ఉద్యమించి మెడలు వంచాలని కోరారు.
సిపిఎం పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి మాట్లాడుతూ సర్వీస్ ఇనాం భూములను పెట్టుబడిదారులకు అప్పగించే కుట్ర లో భాగంగానే సర్వీస్ ఇనాం భూములను నిషేధం విధించారనే అపప్రదను తొలగించుకోవాలని కోరారు.
సర్వీస్ ఇనాం భూములను గతంలో మాదిరిగా హక్కుదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.
సిపిఐ ప్రాంత కార్యదర్శి అంబోజి శివాజీ మాట్లాడుతూ అమరావతిలో సర్వీస్ ఇనాం భూ యజమానులకు



ఇచ్చిన మినహాయింపులను ప్రభుత్వం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఉన్న ఇనాందారులను ఎందుకు ఇబ్బందులు పెడుతుందని ప్రశ్నించారు. సర్వీస్ ఇనాం భూ బాధితులు చేపట్టే ఆందోళనకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని వారు ప్రకటించారు.
ఆరో రోజు దీక్షలో పొట్టబత్తిన పాండు రంగారావు, కాకరపర్తి జనార్దన్ రావు, అబ్బో రజాక్ ఘట్టమనేని నవీన్, శివరామకృష్ణయ్యలు పాల్గొన్నారు.
ఇలా భూబాధితుల సంఘం తరఫున రంగాపురం నరసింహారావు, యలవర్తి అచ్యుత రామయ్య, చింతపల్లి ప్రసాదు, కాకరపర్తి వెంకట రమేష్, కోలపల్లి బుల్లి బాబు, నూకల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య పరికరాలున్నా - ఖాళీగా ఉన్న పిల్లల డాక్టర్ పోస్టు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువుల అత్యవసర వైద్యం అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రికే పరుగులు.. పేదలకు ఉచిత వైద్యం ఏమౌతుంది.
ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువుల కోసం అవసరమైన బెడ్లు,అత్యవసర పరికరాలు అందుబాటులో ఉన్నాయి.కాని చిన్నారుల వైద్య నిపుణుడు మాత్రం (పెడియాట్రీషియన్) అందుబాటులో లేకపోవడం,గర్భిణీ సమయంలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ అవసరమైతే ప్రభుత్వ వైద్యశాలో లేకపోవడం ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.దీనితో ప్రైవేటు వైద్యశాలకు పేద కుటుంబాలు పరుగులు తీయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.ప్రసవం అనంతరం శిశువుకు అకస్మాత్తుగా శ్వాస సమస్యలు,ఉమ్మనీరు ఊపిరితిత్తుల్లోకి వెళ్లడం,ఆక్సిజన్ స్థాయి పడిపోవడం, తీవ్రమైన కామెర్లు లేదా ఇతర అత్యవసర సమస్యలు వస్తే ఇంక్యుబేటర్, రేడియంట్ వార్మర్, ఆక్సిజన్, వెంటిలేటర్, ఫోటోథెరపీ,ఐవి మందులుద్రవాలు, నిరంతర మానిటరింగ్ కొన్ని సందర్భాలలో అవసరం అవుతుంది.కాని దానికి సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉన్నాయి.కాని వాటిని వినియోగిస్తూ శిశువుకు తక్షణ నిర్ణయం తీసుకుని చికిత్స అందించే నిపుణుడు సంవత్సరాల తరబడి ఆ పోస్ట్ ఖాళీ గా ఉన్నదనేదే అసలు ప్రశ్న!ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం ఉచితంగా జరిగినా.. శిశువుకు అత్యవసర వైద్యం అవసరమైన సమయంలో నిపుణుల కొరత కారణంగా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తే పేద కుటుంబానికి ఉచిత ప్రభుత్వ వైద్యం కాస్తా అదనపు ఖర్చు గా మారే పరిస్థితి ఏర్పడుతోంది.నవజాత శిశువుల విషయంలో నిమిషాల ఆలస్యం కూడా కీలకమయ్యే పరిస్థితుల్లో,పరికరాలు ఉన్నా,ఏళ్ల తరబడి పిల్లల డాక్టర్ పోస్టు ఖాళీగా ఎందుకు ఉందనేది ప్రజల నుండి వస్తున్న ప్రశ్నలు.దీని వల్ల పేదలకు ప్రయోజనం చేకూరేనా.ఈ అంశంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పిల్లల వైద్య నిపుణుడి పోస్టును భర్తీ చేయడంతో పాటు, నవజాత శిశువులకు 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గణేష్ నగర్ లో రామాయణ పురాణ సమాప్తి -హనుమాన్ ఆలయానికి చంద్రం హనుమాన్ విగ్రహానికి పెట్టడం జరిగింది





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
భైంసా పట్టణంలోని గణేష్ నగర్ లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రామాయణ పురాణ సమాప్తి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గణేష్ నగర్ లోని హనుమాన్ ఆలయంలో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు.
ఈ సందర్భంగా హనుమాన్ ఆలయానికి చంద్రం ప్రతిష్ఠించి, భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక భజనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామాయణ పురాణ పారాయణం విన్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.
అనంతరం దేవతలను వేడుకుంటూ రాష్ట్రంలో అధిక వర్షాలు కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.
కార్యక్రమం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తోట రాము ఆధ్వర్యంలో జరిగింది. పురాణ పారాయణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సాయి, జి. ముత్తన్న, తోట రాజు, నారాయణ, నరేష్, పెరుగు నవీన్, సంఘ కార్యవర్గ సభ్యులు, మున్నూరు కాపు సంఘ పెద్దలు, గణేష్ నగర్ గల్లీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## భైంసాలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో మట్టి గణపతిపై అవగాహన కార్యక్రమం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు భైంసాలోని గుజిరి గల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్ లో మట్టి గణపతి విగ్రహంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా మన సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు జల కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు.
ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగుల వల్ల చెరువులు, నదులు కలుషితమవుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించాలని పిలుపునిచ్చారు. భక్తి, పర్యావరణ పరిరక్షణ రెండూ సమానంగా అవసరమని, విద్యార్థులు సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు.
"భక్తితో గణపతిని పూజిద్దాం... బాధ్యతతో ప్రకృతిని కాపాడుదాం" అనే నినాదంతో విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. మట్టి గణపతి – మన భక్తికి ప్రతీక, మన ప్రకృతి పరిరక్షణకు బాట అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జయప్రద ఫౌండేషన్ మెగా జాబ్ మేళా

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో విద్యా వైద్య రంగాలలో అందించుచున్న సేవలతో పాటు యువతకు వారి భవిష్యత్తుకు మంచి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేయాల నే ఉద్దేశంతో ది.13 -9 -26న ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు,10వ తరగతి నుండి ఐటిఐ, ఇంటర్,డిగ్రీ,పీజీ,డిప్లమో,ఇంజనీరింగ్,చదివినయువతకు,శుభమస్తు కళ్యాణ మండపం జగ్గయ్యపేట పట్టణం చిల్లకల్లు రోడ్డులో, ప్రముఖ టి సి ఎస్, ఇన్ఫోసిస్,యాక్సెంచర్, టీవీఎస్, అపోలో టైర్స్, అమరన్ బ్యాటరీస్,తులసి సీడ్స్, వంటి 20 ప్రముఖ కంపెనీల నుండి వచ్చు ఐటి, నాన్ ఐటి, ఉద్యోగ అవకాశాలను యువత ఉపయోగించుకొన వలసినదిగా కోరుచున్నాను. అదేరోజు సెలెక్ట్ అయిన




వారందరకు అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా ఇస్తారని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన గలరని కోరుచున్నాను.
ఇట్లు,
జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్.
తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు.

# ధరూర్లో ఆర్టీసీ బస్సు గుద్ది మరణించిన తిరుమల గంగాధర్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
జగిత్యాల జిల్లా ధరూర్ గ్రామంలో ఈ తెల్లవారుజామున జగిత్యాల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సునెంబర్ టీ జి 21ఓ0041గుద్ది తిరుమల గంగాధర్ మరణించారు ఈరోజు పొద్దున తన ఇంటి నుండి సైకిల్ పై మెయిన్ రోడ్డు 563 నేషనల్ హైవే రోడ్డుపై సైకిల్ పై వెళ్తున్న తన తండ్రి తిరుమల గంగాధర్ను ఆర్ టి సి బస్ గుద్ది తల పగిలి మరణించారు అని గంగాధర్ కొడుకు అభిషేక్ తెలిపారు ఈ సందర్భంగా తండ్రి అభిషేక్ మాట్లాడుతూ మేము చిన్నగా టీ స్టాల్ నడుపుకొని బ్రతికే మా తండ్రి మరణించడాశీ పట్ల మా కుటుంబం పోషణ కరువాయే పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వము ఆదుకోవాలని అభిషేక్ కోరారు మృతునికి ఒక అమ్మాయి ఒక అబ్బాయి భార్య రాధ కలదు బస్సు డ్రైవర్ కత్తి సత్యనారాయణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య రాధా ప్రభుత్వాన్ని కోరారు

# బీమారం మండలస్థాయి ప్రభుత్వ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
జగిత్యాల జిల్లా భీమారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు గా విధులు నిర్వహిస్తున్న చెరుకు సంధ్యారాణి పిల్లలకు భాషా బోధన లో చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ



ఉపాధ్యాయురాలిగా గుర్తించి సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి, ప్రధానోపాధ్యాయులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల వాణి నగర్‌లో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో చిన్నారులు వివిధ వేషధారణ మధ్యలో ఘనంగా గణపతి ఆగమనం





**-ముఖ్య అధితిగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

జగిత్యాల పట్టణంలోని 27వ వార్డు వాణి నగర్ ధర్మశాల సమీపంలో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గణపతి ఆగమనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో అలరించగా, వారి మధ్య మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని చిన్నారులను అభినందించారు.

గణపతి బప్పా మోరియా నినాదాలతో వాణి నగర్ ప్రాంతం భక్తి సందడితో మార్మోగింది. త్రిశూల్ యూత్ సభ్యులు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

## కుబీర్ మండలంలోని సోమేశ్వర్ తండాలో శ్రీ జగదాంబ సేవాలాల్ దేవాలయానికి 22 లక్షలు మంజూరు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని సోమేశ్వర్ తండాలో శ్రీ జగదాంబ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి సుమారు 22 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. దేవాలయ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ ప్రారంభమైంది.

ఈ టెండర్ కాపీని శనివారం తండావాసులకు అందజేశారు. దేవాలయం మంజూరు కావడం పట్ల తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.

దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి టెండర్ ప్రక్రియ చేపట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డిలకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేవాలయం నిర్మాణంతో తండావాసుల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తండా నాయక్ ఆడే నజం, ఆలయ అధ్యక్షుడు సురేష్ రాథోడ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్, నరేందర్, జాదవ్ తుకారాం, దన్ను, రాథోడ్ శ్యామ్, జాదవ్ రామదాస్, జాదవ్ గజానన్, రాథోడ్ నరేందర్, ఆడే రోహిదాస్, రాథోడ్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ






ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వనిత రాజ్ కుమార్ అర్హులైనటువంటి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నారు. అని స్కానర్ ద్వారా రేషన్ పొందే ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. చిన్న పరిమాణంలో ఉండే కార్డులతో ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందన్నారు. ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత రాజ్ కుమార్, ఉప సర్పంచ్ వెంకట్రాజ్ గౌడ్, కారోబర్ సంజీవ్, జిపిఓ నరేందర్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్, మరియు గ్రామ ప్రజలు ఇందులో పాల్గొన్నారు.

## వైరల్ మోజులో విలువైన సమయం వృథా!

## 'వైరల్ వెంట పరుగెట్టొద్దు.. జీవితాన్ని కోల్పోవద్దు!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:




భద్రాద్రి కొత్తగూడెం:సామాజిక మాధ్యమాల్లోవైరల్ అవుతున్న వీడియోలు,చిత్రాలు,కొత్త పోకడలపై యువతలో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది.వినోదం కోసం ప్రారంభించిన చిన్న వీడియోల వీక్షణం గంటల తరబడికొనసాగడంతో విలువైన సమయం,ఏకాగ్రత,నిద్ర వృథా అవుతున్నాయని ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ చిర్రా శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఇతరులను చూసి ఆలోచించకుండా అనుకరించడం కంటే,సాంకేతికతనువిజ్ఞానం,విద్య,ఉపాధి,సమాజ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలనిసూచించారు.పిల్లల ఫోన్ వినియోగాన్ని నియంత్రించాలంటే ముందుగా పెద్దలే తమ అలవాట్లను మార్చుకోవాలని అన్నారు.డబ్బు,వస్తువులు తిరిగి సంపాదించవచ్చు..కానీ గడిచిపోయిన సమయం తిరిగి రాదు.వైరల్ మోజు కంటే మానవ జీవితం విలువైనదని ఆయన పేర్కొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణకు శ్రీ శ్లోక పాఠశాల పిలుపు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

హాలియా: పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ లక్ష్యంగా శ్రీ శ్లోక పాఠశాల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా శ్రీ శ్లోక పాఠశాల విద్యార్థులు, చైర్మన్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు కలిసి హాలియా పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కె. సాయి ప్రశాంత్కు మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. పోలీస్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులకు కూడా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కుకుడాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు బదులుగా ప్రకృతికి అనుకూలమైన మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు.

ప్రకృతి మనకు అందించిన విలువైన వరమని, దానిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత, కర్తవ్యమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై చిన్నారుల్లో అవగాహన పెంచేందుకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాదియా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి..

**- జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించాలి**

**- బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:



హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక రోజైన సెప్టెంబర్ 17ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా "తెలంగాణ విమోచన దినోత్సవం"గా నిర్వహించాలని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడం తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన ఘట్టమని ఆయన అన్నారు. దేశ సమగ్రత కోసం అప్పటి భారత తొలి ఉపప్రధాని, హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక నాయకత్వం వహించారని గుర్తు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో అధికారిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 వేడుకలు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ, సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు నివాళులు, హైదరాబాద్ విమోచన ఉద్యమంలో పాల్గొన్న వీరుల స్మరణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

అలాగే పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యాదగిరి బాబు కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒరగంటి చంద్రశేఖర్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇట్టేడి శేఖర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు దురిశెట్టి మమత, బీజేపీ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర లక్ష్మి, మ్యాదరి అశోక్, జిల్లా కార్యదర్శులు పీసు రాజేందర్ రెడ్డి, సుధవేని మహేశ్ మొదలగు వారు పాల్గొన్నారు

## దళితుల పట్ల కెసిఆర్ ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలి.పిసిసి స్పోక్స్ పర్సన్ జగిత్యాల మీడియా ఇన్ఛార్జ్ కమలాకర్.







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:

జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య తో కలిసి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోవిలేకరులసమావేశంనిర్వహించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ ని అగౌరపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం,దళితుల పట్ల బిఆర్ఎస్ వారికి ఉన్న చిన్న చూపు తెలుస్తుందని,దాన్ని సహించని దళిత సమాజం కెసిఆర్ ఫామ్ హౌస్ ను చావు దప్పుతో ముట్టడించే ప్రయత్నం చేస్తే వారు వెళ్ళిన ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దళితులను అవమానించడమేనని ఇలాంటి సిగ్గుమాలిన పనులు చేస్తున్న కేసీఆర్, కేటీఆర్,బిఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల.వాణి శ్రీనివాస్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,కొత్తమోహన్, పిసీసీ సెక్రెటరీ బండ శంకర్,పిసిసి సేవాదళ్ సెక్రటరీ బోగోజీ.ముఖేష్ కన్నా,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మన్సూర్ అలీ, బలుస సాయి తదితరులు పాల్గొన్నారు.

## వ్యసనాలకు యువత దూరంగా ఉంటూ జాతీయ భావనతో దేశ ధర్మ రక్షణకు పాటుపడాలని వక్తల పిలుపు...

**రాయికల్ లో ప్రణుతి జూనియర్ కళాశాలలో వి.హెచ్.పి, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్' అవగాహన సదస్సు...**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:



యువత గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, జాతీయభావంతో దేశ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. బజరంగ్ దళ్ జగిత్యాల జిల్లా రాయికల్ ప్రఖండ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రణుతి జూనియర్ కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన, మార్గదర్శక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత ఆరోగ్యంతో పాటు వారి విద్య, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. వ్యసనాల కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రాబోయే తరాలకు ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన, వ్యసనరహిత యువతను అందించడమే 'నషా ముక్త్ భారత్ అభియాన్' లక్ష్యమని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఏఎస్ఐ సైపుద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ బందెల తిరుపతి, శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా గోరక్ష ప్రముఖ్ వినయ్, మండల కో-కన్వీనర్ రాజు, కళాశాల ప్రముఖ్ వరుణ్, రవి కిరణ్, ప్రశాంత్,



అజయ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరో రోజు కొనసాగిన గడప గడపకు ప్రజా పోరుబాట

**- రెండేళ్లుగా ఎర్రకాలువ ప్రక్షాళనపై మున్సిపాలిటీ నిర్లక్ష్యం ఎందుకు?**

**- ఎర్రకాలువను వెంటనే ప్రక్షాళన చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి: తన్నీరు నాగేశ్వరరావు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:





జగ్గయ్యపేట పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గడప గడపకు ప్రజా పోరుబాట కార్యక్రమం ఆరో రోజు శుక్రవారం సాయంత్రం కొనసాగింది. జగ్గయ్యపేట పట్టణంలోని 28, 29వ వార్డుల్లో ఎర్ర కలవకట్ట, ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ప్రాంతం నుంచి కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వార్డుల్లో పర్యటించి స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా మున్సిపాలిటీలో ఎర్రకాలువ ప్రక్షాళనకు నిధులు కేటాయించినప్పటికీ, కాలువ ప్రక్షాళన పనులు సక్రమంగా ఎందుకు జరగడం లేదని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఇంత కీలకమైన సమస్యపై మున్సిపాలిటీ అధికారులు వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

ఎర్రకాలువ దుస్థితితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

ఎర్రకాలువలో పెద్దఎత్తున చెత్తాచెదారం, చెట్లు పేరుకుపోవడంతో కాలువలో మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడటంతో పాటు పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

కాలువ చుట్టుపక్కల నివసిస్తున్న ఇళ్లలోకి దుర్వాసన వస్తోందని, మురుగు కారణంగా దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తన్నీరు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు.

ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు గడపగడపకు వెళ్లి, వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే గడప గడపకు ప్రజా పోరుబాట లక్ష్యమని వైఎస్ఆర్ సీపీ నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, వార్డు అధ్యక్షులు గుంజ ఆశీర్వాదం, దార్ల ప్రసన్న, యుగేందర్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్ రెండో ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి .
సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు.
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ బెన్న మరియు కాంగ్రెస్ నాయకులు ప్రీథ్వీ రాజ్ గడ్డం మహేందర్ మరియు మహిళా నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి , సుజాత నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన హమారా ప్రసాద్ పై కేసు నమోదు చేయాలి



శ్రీ సత్యసాయి జిల్లా
ఆమడగూరు మండల్ పోలీస్ స్టేషన్ ఇచ్చిన ఫిర్యాదు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
అమడగూరు మండలం మహాజన సోషలిస్ట్ పార్టీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు యనమల గంగులప్ప మండల ఉపాధ్యక్షులు ఎస్పీ నరసింహులు ఉపాధ్యక్షులు పేట సురేష్ మండల గౌరవ సలహాదారులు రామాంజనేయులు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ ను భారత రాజ్యాంగాన్ని చింతపరుస్తూ సోషల్ మీడియాలో విద్వేష పూరిత పోస్టు పెడుతు అవమానించిన ఈనగులపు హమారా ప్రసాద్ పై కేసు నమోదు చేయాలనిమాదిగ రిజర్వేషన్ పోరాడు సొంత ఆధ్వర్యంలో అమడగూరు మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి పురవీధుల గుండా నిరసనలు తెలుపుతూ పురవీధుల గుండా నగులపు హమారా ప్రసాద్ పై కేసు నమోదు చేయాలి ఆమడగూరు మండల పోలీస్ స్టేషన్ జమిందార్ సునీల్ హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ గౌడ పోలీస్ అధికారులకు వినతి పత్రం అందజేశాము ఈ సందర్భంగా మండల దండోరా నాయకులు యనమల గంగులప్ప మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ ఆమడగూరు మండల కేంద్రంలోని నిరసనలు ధర్నాలు హమారా ప్రసాద పై ఎఫ్ఆర్ చేయాలనివినతి పత్రం అందజేశారుచేశారు.
ఆమడగురుఅంబేద్కర్ చరిత్ర రాజ్యాంగాన్ని వక్రీకరిస్తూ భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో విద్వేషాలు రెచ్చ గొట్టే దాన్ని సహించబోమని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఆందోళనలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు .
ఇలాంటి తప్పుడు ప్రచారం చేసిన నగులుపు అమర ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని మండల్ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమడగూరు మండలంఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి వాణిల దొడ్డప్ప

# మృతి చెందిన వేమన్న మృతదేహానికి నివాళులు అర్పించిన దండోరా నాయకులు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
అమడగూరు మండల కేంద్రంలోని అమడగూరు దళితవాడగ్రామం లో తండ్రిపూలికుంట వేమ తల్లి గంగులమ్మ మాజీ సర్పంచ్ పూలికుంటవేమన్న 12వ తేదీ తెల్లవారుజామున మరణించినాడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అమడగూరు మండల అధ్యక్షులు యనమల గంగులప్ప మండల ఉపాధ్యక్షులు ఎస్పీ నరసింహులు మండల ప్రధాన కార్యదర్శి వాణిల దొడ్డప్పమండల గౌరవ సలహాదారులు రామాంజలు పూలకుంటపల్లిచెవుల చెవుల నంజ ప్పమరిమేకల లక్ష్మీనారాయణకక్కల మునిస్వామి లక్ష్మీదేవికార్యవర్గ సభ్యులుసందర్శించి ఆమడగూరు గ్రామానికి చెందిన మృతి చెందిన పూలుకుంట వేమన్న మృతుడు ఆత్మశాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థించారు అంత్యక్రియలలో పాల్గొన్నారు .
ఈ కార్యక్రమంలోపూలి కుంటపల్లి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ అధ్యక్షులు యనమల గంగులప్ప ఆమడగురు ఎమ్మార్పీస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రవిచంద్ర అంజి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వినాయక చవితి పండుగ కారణంగా సోమవారం గ్రీవెన్స్ రద్దు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
పల్నాడు జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరుపుకునే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, రాబోయే సోమవారం అనగా సెప్టెంబర్ 14వ తేదీన ప్రభుత్వం అధికారికంగా సెలవు దినం ప్రకటించడం జరిగింది. ఈ నేపథ్యంలో, ప్రతి వారం సోమవారం నాడు నరసరావుపేటలోని జిల్లా ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో అత్యంత క్రమశిక్షణతో మరియు పారదర్శకంగా నిర్వహిస్తూ వస్తున్న 'గ్రీవెన్స్' (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం)ను ఆ ఒక్క రోజుకు రద్దు చేయడం జరిగిందని పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్ ఒక అధికారిక ప్రకటన ద్వారా వెల్లడించారు.
ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ వ్యక్తిగత, కుటుంబపరమైన లేదా ఆస్తులకు సంబంధించిన పలు రకాల సమస్యలపై పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయడానికి, విన్నవించుకోవడానికి దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు, బాధితులు ఈ పరిపాలనాపరమైన మార్పును గమనించాలని కోరారు. సెలవు దినం కారణంగా



సోమవారం నాడు గ్రీవెన్స్ కార్యక్రమం ఉండదని, ప్రజలు ఈ విషయాన్ని ముందస్తుగా గ్రహించి ఎస్పీ కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురికావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పండుగ వాతావరణం ముగిసిన తర్వాత యథావిధిగా తదుపరి వారంలో గ్రీవెన్స్ కార్యక్రమం పునఃప్రారంభించబడుతుందని, ప్రజలందరూ ఈ మార్పును గమనించి పోలీసు శాఖకు పూర్తి సహకారాలు అందించాలని ఆయన ఆ ప్రకటనలో ప్రత్యేకంగా కోరారు.

# అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ జన్మదిన వేడుకల్లో రక్తదానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:)
అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ జన్మదినశీ సందర్భంగా అచ్చంపేట పట్టణంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్దకొత్తపల్లి మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా రక్తదానం చేసి శాలువాతోసన్మానించి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు శాలువాతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా తగిలి కృష్ణయ్య మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీకి దాదాపు పదేళ్లపాటు అధికారం లేకపోయిన సమయంలోనూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలో మనోధైర్యాన్ని నింపుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పార్టీ కోసం నిరంతరం పనిచేశారని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలపై నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు.
2023 అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణపై విశ్వాసం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం కూడా నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.
అదేవిధంగా గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం కలిగిన నాయకుడని అన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ సంస్థానం సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేక చొరవ ద్వారా భారత దేశంలో విలీనం అయిన సెప్టెంబర్ 17 న తెలంగాణా విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ డిమాండ్ చేశారు.శనివారం రోజు తొర్రూరు పట్టణంలో స్థానిక గెస్ట్ హౌస్ లో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశానికి ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధిస్తే నిజాం నిరంకుశ పాలన లో ఉన్న తెలంగాణ ప్రాంతానికి సెప్టెంబర్ 17 న స్వాతంత్ర్యం వచ్చింది అని తెలిపారు.నిజాం నిరంకుశ పాలన లో తెలంగాణ ప్రజలు నరకం చవిచూశారు అని, రకరకాల పన్నులతో పాటు ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చుకు తిన్నారని, విచ్చల విడిగా మత మార్పిడిలకు పాల్పడి ఎదురు తిరిగిన ప్రజలను చిత్ర హింసలకు గురిచేశారని,మహిళల మాన ప్రాణాలను తీసేసారని, చివరికి తెలంగాణ ప్రాంతాన్ని పాకిస్థాన్ లో కలుపడానికి కుట్రలు పన్నిన నిజాం నవాబు ధాష్టీకాలను అప్పటి భారత ఉప ప్రధాని సర్దార్



వల్లభాయ్ పటేల్ ప్రత్యేక చొరవ చూపి ఆపరేషన్ పోలో ద్వారా నిజాం నవాబు మెడలు వంచి తెలంగాణ కు విముక్తి కల్పించాడని అలాంటి ప్రాముఖ్యత కలిగిన సెప్టెంబర్ 17 న ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించక పోవడం వెనుక కేవలం ముస్లిం ఓటు బ్యాంకు, మజ్లిస్ పార్టీ ఒత్తిడి కారణం అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా ఈ ఉత్సవాలను అధికార లాంఛనాలతో నిర్వహిస్తూ తెలంగాణ విమోచనోద్యమం లో అసువులు బాసిన అమర వీరుల కు ఘన నివాళులు అర్పించడం జరుగుతుంది అని తెలిపారు.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి తెలంగాణ ప్రజల మనోభావాలను, ఆత్మ గౌరవాన్ని కాపాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు లేగా రాంమోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్,రంగు రాములు, చింతా సృజన్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలుపుల శంకర్, తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షులు గట్టు రాంబాబు, పెద్దవంగర మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరా చారి, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్, అలిసేరి రవిబాబు, దేవరకొండ విష్ణు, మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్, బీజేవైఎం జిల్లా నాయకులు నూకల నవీన్,తూర్పాటి సాయి ముకేష్,తూర్పాటి మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చిట్టుమల్ల రవీందర్...

- చైర్మన్ తోపాటు 12మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన అధికారులు..
- శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మండల అధ్యక్షుడు అందే సురేష్..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)నూతన చైర్మన్‌గా చిట్టుమల్ల రవీందర్ శనివారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు.సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటులచేసిన ప్రత్యేక సమావేశంలో అధికారులు ఆయనతో పాటు 12మంది నూతన డైరెక్టర్లతో అధికారికంగా ప్రమాణస్వీకారంచేయించారు.చైర్మన్‌రవీందర్‌తో పాటు ప్రమాణస్వీకారం చేసిన వారిలో డైరెక్టర్లు చాడ మహిపాల్ రెడ్డి,పోటు మల్లారెడ్డి,చిట్యాల బాల్ రేడ్డి,పచ్చిమట్ల లక్ష్మీ, కూతాటి తిరుపతి,శ్రీరామోజు రాజకుమార్,చింతపుల సాయన్న,కనగడ్ల శ్రీనివాస్, మద్రి శ్రీనివాస్, బెజ్జంకి భాగ్య, పిల్లి కొమురయ్య,బొమ్మగానిపరుశురాములు ఉన్నారు. ప్రమాణస్వీకార మహోత్సవం అనంతరం సింగిల్





విండో కార్యాలయంలో నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్,స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్ హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చింతపుల నరేందర్,అల్లెపు సంపత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు బదుకోలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,గుళ్ళ రాజు,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పూదరి వేణు,ఎనగందుల లక్ష్మణ్,మాచమల్ల రమణయ్య, బోయిని నరేష్,గట్టు ప్రశాంత్,సోషల్ మీడియా మండల కన్వీనర్ జిల్లేల రమేష్, పోతర్ల శివాంజనేయులు,గంగిపెల్లి సురేష్,ఎలగందుల శివకుమార్ తోపాటు పలువురు సహకార సంఘ ప్రతినిధులు,రైతులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీసం మెలేసి జూలకంటి సవాల్..!

- మగాడివైతే వరికపూడిశెలపై చర్చకు సిద్ధమా పిన్నెల్లి..?
- స్థానిక ఎన్నికల్లో రౌడీయిజం చూపితే తాటతీస్తాం..!
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
మీసం మెలేసి సవాల్ చేస్తున్న మాచర్ల నియోజకవర్గంలో రెండేళ్ల కూటమి పాలనకు..ఐదేళ్లు సాగించినవైసీపీ రాక్షస పాలనపై చర్చకు సిద్ధామా అంటూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఎమ్మెల్యే జూలకంటి ధ్వజమెత్తారు. శనివారం నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిపై కీలక వ్యాఖ్యలు చేశారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణంపై అసత్య ప్రచారాలు మానుకుని.., మాగాడివైతే.. నీకు దమ్ముంటే మీ హయంలో తెచ్చిన అనుమతులతో నువ్వు రా.., మా ప్రభుత్వంలో మేము తీసుకొచ్చిన అనుమతులు.., ఇచ్చిన నిధులతో నేను వస్తా.. రైతుల సమక్షంలో చర్చకు కుర్చుందామని తెగేసి చెప్పారు. అటవీశాఖ అనుమతులు వస్తే సరిపోవు అని.., పర్యావరణ, కృష్ణా రివర్ బోర్డు, పక్క రాష్ట్రాల అంగీకార పత్రాలు, కేంద్ర జలవనరుల శాఖ అనుమతులు ఇలా అనేక అనుమతులను దాటుకుని ప్రాజెక్ట్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయని చెప్పారు. ఇప్పటికే ఫారెస్ట్ క్లియరెన్స్ కు రూ. 14.05 కోట్లు.., భూ సేకరణకు రూ.63.14 కోట్ల నిధులను ప్రాథమికంగా ఖర్చు చేశామన్నారు. భూటకపు భూమి పూజలతో, శంకుస్థాపనలతో రెండు దశాబ్ధాలుగా నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజలను వంచించిన నీచుడెవరో అందిరికీ తెలుసన్నారు. రైతుల కోసం జూలకంటి దుర్గాంబ జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొస్తే.., వ్యాపార వనరుగా మల్చుకుని నీళ్ల అమ్ముకున్న ఘనుడివి నువ్వు కాదా పిన్నెల్లి అని ఆరోపించారు. అనుపు, కొప్పునూరు, ధర్మవరం , పేటసన్నెగండ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ మూలన పెట్టి, కమిషన్ల కోసం కక్కుర్తిపడింది నీవు కాదా కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తారు. రూ.850 కోట్లతో జల్ జీవన్ మిషన్, రూ. 160 కోట్లతో అమృత్ స్కీం పథకాలు ద్వారా గ్రామీణ, పట్టణ తాగునీటికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ఒక్కసారి గ్రామాల్లోకి తిరిగితే అర్థమౌతోందని పేర్కొన్నారు. మాటలతో మభ్యపెట్టడాలు, భుజాలు నిమిరి గొంతులు కొయ్యడం తనకు చేతకాదని, నవులూరి చెన్నారెడ్డిని నమిలిమింగింది ఎవరో ప్రజలందరికీ తెలుసున్నారు. కష్టపడి పని చేసిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలందరికీ తగిని న్యాయం చేస్తానని.., అది నీలాంటి నీచ రాజకీయాలు చేసే వ్యక్తులు విమర్శిస్తే తాను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

**స్థానిక ఎన్నికల్లో రౌడీయిజం చూపితే తాటతీస్తాం..!**

రానున్న స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గంలో రౌడీయిజం చేయాలని చూస్తే తాటతీస్తామని పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, వైసీపీ నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరించారు. రెచ్చిపోయి, ఎన్నికల్లో అలజడులు సృష్టిస్తే.., చూస్తూ ఊరుకోమని.., చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. గుండాయిజానికి వచ్చినా.., రౌడీలతో వచ్చినా .. భయపడేదే లేదన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనే తమకు విజయం తెచ్చిపెడుతోందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు, రాష్ట్ర, జాతీయ రోడ్లు , డ్రైనేజీలు, పట్టణ సివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్యా, వైద్యం వంటి వాటికి గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయిస్తూ.., అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నామన్నారు.

**అభివృద్ధికి పెద్దపీట.. అరాచకంపై ఉక్కుపాదం..!**



మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తూ.. అరాచకాలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. కూటమి పార్టీలు వారు, వైసీపీ, ఇతర వర్గాలు వారు ఎవరైనా, ఎటువంటి వ్యాపారాలు చేసుకుంటున్నా.. వారి వద్ద నుంచి సింగిల్ పైసా కూడా కమిషన్ ను ఆశించేది లేదని పేర్కొన్నారు. మీ హయంలో ఏ విధంగా దోచుకున్నారో నిరూపితమైయ్యాయని వివరించారు. తాగు,సాగు, రోడ్లు, మౌలిక వసతుల ప్రాజెక్టుల అభివృద్ధి.., ఉద్యోగం, ఉపాధి, పారిశ్రామీకరణ వంటి అనేక రంగాలకు ఊతం ఇచ్చేలా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో పాలనను సాగిస్తున్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు పంగులూరి అంజయ్య, కజ్జం సైదయ్య, రాజబోయిన మధు, కళ్లం రామాంజిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, మాచర్ల వాసు, వజ్రం నాయక్, మంజుల వెంకటేశ్వర్లు, బత్తుల అంకమరావు, కాంతి కుమార్, లాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12:
వినాయక చవితి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాలమధ్య జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్న మట్టి గణపతి ప్రతిమలు, వినాయక వ్రతకల్ప పుస్తకాలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను భక్తి, ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ నిర్వహించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల





సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చున్నారు.మట్టి గణపతుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వాసవి క్లబ్ సభ్యులు ఉచితంగా ప్రతిమలను, వ్రతకల్ప పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. భక్తులు గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించి, పండుగ సందేశాన్ని సమాజంలో చాటాలని సూచించారు.
వినాయక చవితి సందర్భంగా యువత, ప్రజలు ఉత్సవాలనుప్రశాంతవాతావరణంలోనిర్వహించుకోవాలని, నిబంధనలను పాటిస్తూ పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేడుకలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజకుమార్, కోశాధికారి బత్తుల వీరబ్రహ్మం, సభ్యులు గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి, భవనాసి రవితేజ, కొత్తూరు చందు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి : శ్రావ్య సుధీర్ రెడ్డి

**సూర్యపేట్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 12:**
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఈ నెల 19న నిర్వహించనున్న భారీ "మెగా జాబ్ మేళా"ను జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షురాలు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి సూచనలతో, కాంగ్రెస్ ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో కోదాడలోని సిసి రెడ్డి కాన్వెంట్ స్కూల్‌లో ఈ ఉపాధి నియామక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమె కొనియాడారు. ఈ నెల 19న ఉదయం 8:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళాలో దేశంలోని వివిధ రంగాలకు చెందిన పలు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమలు పాల్గొంటున్నట్లు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతీ యువకులు అందరూ దీనికి అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల నైపుణ్యాల ఆధారంగా ఆయా కంపెనీలలో నేరుగా ఇంటర్వ్యూల ద్వారా తక్షణకెరీర్ అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. నిరుద్యోగ యువత ఎలాంటి మధ్యవర్తులను నమ్మకుండా, నేరుగా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఉద్యోగాలు పొందేందుకు ఇదొక సువర్ణావకాశమని ఆమె అన్నారు. అభ్యర్థుల నమోదు



ప్రక్రియ కోసం ప్రాంగణంలో ప్రత్యేక రిజిస్ట్రేషన్ సహాయక కౌంటర్లు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి నిరుద్యోగికి ఈ సమాచారం చేరేలా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువత తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, బయోడేటా వంటి పూర్తి వివరాలతో సకాలంలో హాజరై, ఈ అవకాశాన్ని చేజార్చుకోకుండా విజయవంతం చేయాలని శ్రావ్య సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కామెడీ స్కిట్‌తో పోటీపడుతున్న బీఆర్ఎస్

## టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ మాజీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12:**
తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ నిర్వహించిన మాక్ అసెంబ్లీపై టీపీసీసీ మీడియా , కమ్యూనికేషన్ మాజీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి తనదైన శైలిలో స్పందించారు. మాక్ అసెంబ్లీపై మార్క్ సెటైర్లు వేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించిన సామ రామ్మోహన్ రెడ్డి.. బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీని కామెడీ స్కిట్‌తో పోల్చారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ నేతలు డ్రామాలకు తప్ప దేనికీ పనికిరారంటూ విమర్శలు గుప్పించారు. మాక్ అసెంబ్లీలో పేరుతో ఈ విషయాన్ని మరోసారి నిరూపించుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు



## కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద నిరసనను ఖండించిన బీఆర్ఎస్వీ, మాదిగ జేఏసీ..

## ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థి నేతల నిరసన.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు..



**ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12 :**
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన నిరసనను ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ, ఓయూ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి నరేష్, ఓయూ మాదిగ జేఏసీ చైర్మన్ బుసిపాక గణేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొంపల్లి నరేష్, గణేష్ మాదిగ మాట్లాడుతూ దళితులు, మాదిగల అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదన్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద చావు డప్పులతో నిరసన చేపట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ పిలుపుతో దళితులు, మాదిగ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో పలువురు మాదిగ విద్యార్థి నాయకులకు రాజకీయ, రాష్ట్రస్థాయి పదవుల్లో అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో తీవ్రంగా ప్రతిఘటిస్తామని విద్యార్థి నేతలు హెచ్చరించారు. దళిత విద్యార్థుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శులు కొండా గణేష్, గంగధార వెంకట్, అర్జున్, గోపి, సాయి, సాయికిరణ్, రాఘువేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా చేయాల్సింది ఎవరు?

## రూపాయి జీతం తీసుకొని పేదలకోసం పనిచేస్తున్న నేను రాజీనామా చేయలా?

**రూ. 21 కోట్లు తీసుకొని అసెంబ్లీకి రాకుండా ఫార్మ్ హౌస్ లో ఉన్న కే.సీ.ఆర్. రాజీనామా చేయలా?**
**అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్ రాజకీయాలా?**
**'పొంగులేటి.. పొంగు' అంటూ ఎందుకు భయపడుతున్నారు?**
**మాజీ మంత్రి హరీష్ రావు ను ప్రశ్నించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12 :**
22ఏ భూముల అంశాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ ఆరోపణలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే.. అసత్య ప్రచారాలతో ప్రభుత్వాన్ని, తనను లక్ష్యంగా చేసుకోవడం ఎందుకని ప్రశ్నించారు.
"చీము, నెత్తురు, సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేయాలని నన్ను అడుగుతున్నారు. మరి ప్రజాధనంతో ఇన్నేళ్లు అధికారాన్ని అనుభవించి.. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన వారు రాజీనామా చేయాల్సింది కాదా?" అని మంత్రి నిలదీశారు.
తాను ప్రతి నెల ఒక్క రూపాయి జీతం మాత్రమే తీసుకుంటూ, పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు. "ప్రజల కోసం పనిచేస్తున్న నన్ను రాజీనామా చేయమంటారా?" అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి 21 కోట్ల రూపాయలు పొంది అసెంబ్లీకి ప్రజలకు మొఖం చాటేసిన కే.సీ.ఆర్. రాజీనామా చేయాలా? అని హరీష్ రావును ప్రశించారు.
అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే




బ్లాక్‌మెయిల్?"అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్. ఇప్పుడు చేస్తున్నది కూడా అదే. మీ బ్లాక్‌మెయిల్‌కు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రభుత్వం ఇది కాదు" అని స్పష్టం చేశారు.
'పొంగులేటి.. పొంగు' అంటూ ఎందుకు భయపడుతున్నారు?
తన పేరును పదేపదే ప్రస్తావిస్తూ 'పొంగులేటి.. పొంగు' అంటూ ప్రతిపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై మంత్రి ఘాటుగా స్పందించారు.
"పొంగులేటి.. పొంగు అని ఎందుకు పదేపదే అంటున్నారు? ఎందుకు అంత భయం? శుభకార్యంలో పాలు పొంగితే శుభం. కానీ గోదావరి, కృష్ణా నదులు ఉగ్రరూపంలో పొంగితే ఆ పొంగులో మీరే కాదు.. మీ పార్టీ కూడా నామరూపాలు లేకుండా పోతుంది" అని వ్యాఖ్యానించారు. కే.సీ.ఆర్. క్రింద పోర్లడినా మరోసారి ముఖ్యమంత్రి కాలేరని ఆనాడు ఖమ్మం సభలో నేను చెప్పినట్లుగానే వచ్చే ఎన్నికల్లో కూడా ఈ సభలో కుర్చేనిది కూడా ఇందిరమ్మ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

## బీసీలకు రాజకీయ న్యాయం కల్పించాలి -బీసీ పొలిటికల్ ఫ్రంట్ డిమాండ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12 :**
జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం , బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్లు టి. చిరంజీవులు (విశ్రాంత ఐఏఎస్), బాలగొని బాలరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇంటెలెక్చువల్ ఫోరం , బీసీ పొలిటికల్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో '56 శాతం బీసీలు.. రాజకీయ న్యాయం ఎక్కడ? తెలంగాణ రాజకీయ ముఖచిత్రం' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా బీసీలకు ఇంకా సంపూర్ణ రాజకీయ స్వాతంత్ర్యం రాలేదన్నారు. మైనారిటీలుగా ఉన్న అగ్రకులాల ఆధిపత్యం కొనసాగుతోందని, జనాభాలో మెజార్టీగా ఉన్న బీసీలు రాజ్యాధికారం, ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. బీసీలు రాజ్యాధికారం చేపడితే అన్ని కులాలకు ఆర్థిక, సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు.
మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. సంఘాలు, పార్టీలు వేరైనా బీసీలంతా ఐకమత్యంతో




రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న మూడు మంత్రి పదవులను తక్షణమే బీసీలకు కేటాయించాలని, గవర్నర్ కోటాలో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తీర్మానించినట్లు చిరంజీవులు, బాలరాజ్ గౌడ్ వెల్లడించారు. వడ్డెర, కుమ్మరి, నాయీబ్రాహ్మణ తదితర కులాలకు ఇప్పటివరకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించలేదని, ఆయా కులాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.
జనగణనలో ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని, బీసీల రాజకీయ ప్రాతినిధ్యంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. బీసీలకు జరుగుతున్న రాజకీయ అన్యాయంపై గణాంకాలతో ప్రజా ఉద్యమాన్ని నిర్మించడంతో పాటు, బీసీ సమాజంలోని అన్ని కులాలు, సంఘాలు, మేధావులు ఐక్యంగా ముందుకు రావాలని సమావేశం పిలుపునిచ్చిందన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ విటల్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, కటకం నర్సింగరావు, ఎర్ర సత్యనారాయణ, తాడూరి శ్రీనివాస్, నీరజ, అంబాల నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

## తెలంగాణ క్రికెట్‌కు ఫుల్ మెంబర్‌షిప్ ఇవ్వాలి

## బాంబే హైకోర్టు, బీసీసీఐ ముందు టీసీఏ న్యాయపోరాటం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12:**
తెలంగాణ క్రికెట్‌కు ఫుల్ మెంబర్‌షిప్ కల్పించాలనే డిమాండ్‌తో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) న్యాయపోరాటాన్ని ముమ్మరం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధికి ప్రస్తుత వ్యవస్థ అడ్డంకిగా మారిందని టీసీఏ ఆరోపించింది. ఈ అంశంపై బాంబే హైకోర్టును ఆశ్రయించడంతో పాటు ఈ నెల 7న బీసీసీఐ నాయకత్వం, బీసీసీఐ అంబుడ్స్‌మన్‌కు సమగ్ర ప్రాతినిధ్యం సమర్పించినట్లు టీసీఏ ప్రధాన కార్యదర్శి ధరం గురువా రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఒక నగర కేంద్రంగా ఉన్న సంఘానికి ఫుల్ మెంబర్‌షిప్ హక్కులు కొనసాగుతుండగా, 32 జిల్లాల్లోని క్రికెటర్లకు సమానమైన అవకాశాలు అందడం లేదని ఆయన పేర్కొన్నారు. 'ఒక రాష్ట్రం--ఒక ఫుల్ మెంబర్' విధానాన్ని పునఃపరిశీలించి, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే విధంగా క్రికెట్ పరిపాలన ఉండాలని కోరారు. బీసీసీఐ రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం




హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఫుల్ మెంబర్‌గా కొనసాగేందుకు అవసరమైన అర్హతలు, ఆర్థిక వ్యవహారాలు, పరిపాలన, పాలనా విధానాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని టీసీఏ తెలిపింది. హెచ్‌సీఏకు సంబంధించిన ఆర్థిక, పాలనా అంశాలతో పాటు న్యాయపరమైన పరిణామాలను కూడా సంబంధిత సంస్థల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొంది. హెచ్‌సీఏ ఎన్నికల్లో క్లబ్‌ల అర్హత, ప్రాతినిధ్యం, కొన్ని క్లబ్‌ల భాగస్వామ్యంపై గతంలో వచ్చిన అభ్యంతరాలను కూడా బీసీసీఐ, న్యాయ సంస్థల దృష్టికి తీసుకెళ్లామని గురువా రెడ్డి తెలిపారు. అయితే తమ పోరాటం వ్యక్తులకు వ్యతిరేకం కాదని, సంస్థాగత పారదర్శకత, జవాబుదారీతనం, ఆర్థిక క్రమశిక్షణ కోసమేనని స్పష్టం చేశారు. 2014 నుంచి తెలంగాణలోని జిల్లాలు, గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధికి టీసీఏ పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం సహా అన్ని జిల్లాల యువ క్రికెటర్లకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలో క్రికెట్ మౌలిక వసతులు, ప్రతిభావంతులకు అవకాశాలు పెంచేందుకు రాష్ట్రవ్యాప్త వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ క్రికెట్ హైదరాబాద్‌కే పరిమితం కాదని, రాష్ట్రంలోని ప్రతి జిల్లా క్రికెటర్‌కు సమాన అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని గురువా రెడ్డి అన్నారు. ఫుల్ మెంబర్‌షిప్ అంశంపై కోర్టులు, బీసీసీఐ, సంబంధిత అధికారిక సంస్థల ముందు తమ వాదనను కొనసాగిస్తామని తెలిపారు

## పురాతన ఆలయాన్ని సందర్శించిన మర్రి శశిధర్ రెడ్డి

**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్. సెప్టెంబర్ 12 :**
బన్సీలాల్ పేట్ లోని "సి" క్లాస్ ప్రాంతంలో శిథిలావస్థలో ఉన్న అతిపురాతన శ్రీ జ్ఞానాంజనేయ స్వామి దేవాలయాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మర్రి శశిధర్ రెడ్డి సందర్శించారు. గత కొంతకాలంగా ఆలయాన్ని మూసివేసి పూజలు నిలిపివేశారని స్థానికులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. 300 గజాల స్థలములో మద్యలో రేకులను తొలగించి మొత్తం స్థలాన్ని కాపాడి, నూతన ఆలయ నిర్మాణానికి సహకరించాలని వారు కోరారు. రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసామని, వారు వచ్చి



విచారణ చేపట్టారని, అక్కడ ఎటువంటి వివాదస్పద నిర్మాణాలను చేపట్టవద్దని సూచించారని వారు అన్నారు. అనంతరం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, అప్పటి వరకు స్వామివారికి ప్రతిరోజూ పూజా కార్యక్రమాలు యథావిధిగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకుడు మర్రి పురురవ రెడ్డి, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బిజెపి బీసీ మోర్చా అధ్యక్షుడు వై సురేష్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు మహేష్ , బన్సీలాల్ పేట్ డెవలప్మెంట్ & వేల్ పేర్ అసోసియేషన్ ప్రతినిధులు సి. ప్రకాశ్ , రామమోహన్, కె. విజయ్ కుమార్, సి. రవీందర్, మదన్ మోహన్, పురుషోత్తం, ఆర్. శివాజీ, చిట్టి , కె. శ్రవణ్, శ్రీహరి పాల్గొన్నారు.

## మైనర్లకు సోషల్ మీడియాను నియంత్రించాలి

## పటిష్టమైన రక్షణ వ్యవస్థ అవసరం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12:**
సోషల్ మీడియాతో పాటు ఇతర డిజిటల్ ప్లాట్ ఫామ్ లు వినియోగించే పిల్లల భద్రతకు మరింత పటిష్టమైన రక్షణ వ్యవస్థ అవ సరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భారతీయ ఒప్పంద చట్టం ప్రకారం, 18 ఏళ్లలోపు మైనర్లు స్వతంత్రంగా ఎలాంటి ఒప్పందాలు చేసుకోవడానికి చట్టపరంగా అర్హులు కానందున, డిజిటల్ ప్లాటీ ఫాన్లు వారితో ప్రైవసీ పాలసీలు, సర్వీస్ టర్మ్స్ ను ఒప్పందాలు చేసుకోకుండా అవసరమైన నియంత్రణలు తీసుకోవాల్సిన అగత్యం ఉన్నదని సూచించింది. కాస్ట్ రైల్స్ ఫర్ చిబ్ర అలయన్స్' అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మార్కి బాగ్స్, జస్టిన్ మోహనలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషన్ ర్ సంస్థ తరపున న్యాయవాది హెచ్ఎస్. ఫూల్కా వాదనలు వినిపించారు. డిజిటల్ ప్లాట్ ఫామ్ వయసు నిబంధనలు, భారత చట్టాల మధ్య ఉన్నవ్యత్యాసాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ఫేస్ బుక్, స్నాప్ చాట్ వంటి కొన్ని ప్లాట్ ఫామ్ ఏళ్ల వయసు నుంచే ఐకౌంట్లు ఓపెన్ చేసే అవకాశం కల్పిస్తున్నా యని పేర్కొన్నారు. భారత చట్టాల ప్రకారం 18 ఏళ్లలోపు వారందరినీ మైనర్లుగా పరి గణిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో పిల్లలు డిజిటల్ ప్లాట్ఫామ్లలోకి ప్రవేశం చినప్పుడు వారి వయసును సక్రమంగా నిర్ధారించడం, వారి వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడం. ప్రమాదకర కంటెంట్ నుంచి వారిని కాపాడటం వంటి అంశాలపై స్పష్టమైన నియమాలు అవసరమని చెప్పారు. సెక్సువల్ ఎక్స్ ప్లాయిటేటివ్ అండ్ అబ్యూజ్ మెటీరియలకు సంబంధించి దేశంలో కఠినమైన శిక్షా నిబంధనలు ఉన్న సమర్థంగా
అమలు చేయడంలో డిజిటల్ వేదికలు విఫలమవుతున్నాయని చెప్పారు. పిల్లలకు సంబంధించిన అభ్యంతరకర కంటెంటు గుర్తించి తొలగించేందుకు ఆటోమేటెడ్ కంటెంట్ ఫిల్టరింగ్ వ్యవస్థలను విస్తృతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. దాంతోపాటు వయసును నిర్ధారించే సమర్థ మైన విధానం ఉండాలన్నారు.

**తల్లిదండ్రుల అనుమతి అవసరం...**

18 ఏళ్లలోపు పిల్లలతో డిజిటల్ ప్లాట్ ఫామ్స్ ఎలాంటి అంగీకారం కుదుర్చు కోకుండా నిబంధనలు రూపొందించాలని సీజేఐ సూచించారు. ఒక మైనర్ డిజిటల్ సేవలను వినియోగించాల్సిన పరిస్థితి ఉంటే తల్లిదండ్రులు, లేదా చట్టబద్ధ సంరక్షకుడి అనుమతి తప్పనిసరి చేయాలని పేర్కొన్నారు. అలాంటి అనుమతి ఇచ్చే వ్యక్తి నిజంగా తల్లిదండ్రులు లేదా చట్టబద్ధ సంరక్షకుడేనా అన్నది గుర్తింపు ధ్రువీకరణ లేదా ఈకేవైసీ ద్వారా నిర్ధారించే విధానం ఉండాలన్నారు. ఇందుకోసం 2021లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మధ్యవర్తిత్వ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నియమాల్లో మార్పులు చేయాలని చెప్పారు. లేనిపక్షంలో ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న సుప్రీం కోర్టు ధర్మాసనం 18ఏళ్లలోపు సయసు ఉన్న పిల్లల సోషల్ మీడియా ఇతర డిజిటల్ ప్లాట్ ఫాంలకు వినియోగించే సమయంలో వారి భద్రత అంశంపై సమగ్ర వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం ,సెప్టెంబర్,13, 2026

www.trinetnews.com

# భీమా వ్యాపారానికి సానుభూతి ప్రధాన ఇతివృత్తంగా ఉండాలి -భీమా నియంత్రణ

**- అభివృద్ధి అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ అజయ్ సేథ్ ఘనంగా ఐఐఆర్ఎం పీజీడీఎం 2024--26 బ్యాచ్ స్నాతకోత్సవం**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12:
భీమా నియంత్రణ మరియు అభివృద్ధి అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డీఏఐ) మరియు తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ అండ్ రిస్క్ మేనేజ్మెంట్ (ఐఐఆర్ఎం), పట్టభద్రులైన విద్యార్థుల విద్యా విజయాలను వేడుకగా జరుపుకుంటూ, పీజీడీఎం 2024--26 బ్యాచ్ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఆర్డీఏఐ చైర్మన్ అజయ్ సేథ్, పట్టభద్రులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రత్యేక కోర్సులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడుతూ భారతదేశ భీమా మరియు రిస్క్ మేనేజ్మెంట్ రంగంలో విస్తరిస్తున్న ఉద్యోగ అవకాశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వేగంగా మారుతున్న ఈ పరిశ్రమలో నిపుణులు విజయం సాధించడానికి నిజాయితీ, సాంకేతికత, ఆవిష్కరణలు మరియు నిరంతర అభ్యాసం చాలా కీలకమని ఆయన నొక్కి చెప్పారు. భీమా రంగంలోని మానవ కోణాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, భీమా వ్యవస్థలో సానుభూతి కేంద్రంగా ఉండాలని, "అందరికీ భీమా" సాధించడానికి మరియు విక్సిత్ భారత్ దార్శనికతకు దోహదపడటానికి ఇది అత్యవసరం అని ఆయన నొక్కి చెప్పారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ సందీప్ కుమార్ శుక్లా, పట్టభద్రులను అంతర్విషయక అభ్యసనం, సాంకేతిక పురోగతి మరియు జీవితకాల నైపుణ్యాభివృద్ధిని స్వీకరించమని ప్రోత్సహించారు. సాంకేతికతను మానవ సామర్థ్యాలతో సమతుల్యం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెబుతూ, సాధనాలు మరియు సాంకేతికతకు మానవ విచక్షణ తోడుగా ఉండాలని, "సాంకేతికతను సద్వినియోగం చేసుకోండి, కానీ మానవ విచక్షణను వదులుకోవద్దు" అని పట్టభద్రులను ఆయన కోరారు. ఐఐఆర్ఎం డైరెక్టర్ ఆటాను కె. దాస్ మాట్లాడుతూ భీమా మరియు రిస్క్ మేనేజ్మెంట్ వ్యవస్థ కోసం నైతిక విలువలు కలిగిన, సాంకేతికంగా సన్నద్ధులైన మరియు పరిశ్రమకు సిద్ధంగా ఉన్న నిపుణులను అభివృద్ధి చేయడంలో ఐఐఆర్ఎం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించరు. ఐఐఆర్ఎం కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్స్ డా, సి. మాధవి ప్రసాద్ వందన సమర్పణ చేసారు.

# ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం 'నిలిచి గెలిస్తేనే ఘనత' పుస్తకావిష్కరణలో విశ్రాంత ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12 :
సమాజ సేవ చేసేవారు చాలా అరుదుగా ఉండే ప్రస్తుత కాలంలో, గత 25 ఏళ్లుగా నిరంతరాయంగా సామాజిక సేవ చేయడం ఎంతో అభినందనీయమని బీసీ మేధావుల ఫోరం చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు కొనియాడారు. 'ఆరోగ్య మిత్ర' స్వచ్ఛంద సంస్థ రజతోత్సవాల సందర్భంగా శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన కార్యక్రమంలో 'నిలిచి గెలిస్తేనే ఘనత' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి.చిరంజీవులు మాట్లాడుతూ.. విద్య, వైద్యం, ఆరోగ్యం, సీనియర్ సిటిజన్స్ సంక్షేమం, మహిళా సాధికారతే లక్ష్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆరోగ్య మిత్ర సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని ఉత్తమ సేవలు అందించి, ప్రభుత్వ గుర్తింపుతో 'పద్మశ్రీ' పురస్కారం అందుకోవాలని ఆకాంక్షించారు. ఇదే వేదికపై ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 42 శాతం బీసీ జనాభా ఉన్నప్పటికీ, వారికి చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లభించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ అశోక్ పరికిపండ్ల మాట్లాడుతూ, సంస్థ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాబోయే రెండేళ్లపాటు 25 ఇతర సంస్థలతో సమన్వయం చేసుకుంటూ, 25 జిల్లాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అంతేకాకుండా 25 మంది ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేయడంతో పాటు 25 పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. 'బీసీ టైమ్స్' అధినేత సంఘం సూర్యారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, పద్మశ్రీ పురస్కార గ్రహీత చింతకింది మల్లేశం, విశ్రాంత ఆర్డీవో వడ్డేపల్లి రామకృష్ణ, బీసీ నాయకులు కోల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తార్నాకలో కొనసాగుతున్న 'సేవా-25' కార్యక్రమాలు.. మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ స్ఫూర్తితో 25 సేవా కార్యక్రమాలకు ప్రణాళిక..

తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12:
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల నిరంతర ప్రజాసేవకు స్ఫూర్తిగా సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ ఇంటలెక్చువల్ సెల్ ఇంచార్జ్ శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో తార్నాకలో చేపట్టిన 'తార్నాక సేవా-25' కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం తార్నాక డివిజన్ లో అన్నదానం, మట్టి వినాయక విగ్రహాల పంపిణీ, వినాయక మండపాలకు సహకారం, ప్రజా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్ట్రీట్ నంబర్ 3లో మట్టి వినాయక విగ్రహాలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ రామ్ వెంకటేష్ మాట్లాడుతూ.. నరేంద్రమోదీ 25 ఏళ్లలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసం పని చేస్తూ నేడు గ్లోబల్ లీడర్ గా ఎదగడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 25 సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నేడు అయిదు కార్యక్రమాలను చేశామన్నారు. మండప సేవ, యువతకు అవగాహన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం ఇలా వివిధ రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు



సామాజిక సేవ మీద అవగాహన కల్పించడం కోసం మరిన్ని కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు కుమారుడు అడ్వకేట్ అవనీష్ మాట్లాడుతూ.. సేవ అనేది ఒకరోజు కార్యక్రమం కాదని, నిరంతరం కొనసాగాల్సిన బాధ్యత అన్నారు. తార్నాక డివిజన్ అధ్యక్షుడు కంటే కరుణాకర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ అందరికీ స్ఫూర్తిదాయకమని, అదే స్ఫూర్తితో తార్నాకలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమాల్లో అడ్వకేట్ శ్రీనివాస్, సుబ్బారావు, కృష్ణ గౌడ్, దేవ, రాధాకృష్ణ, మోహన్, పవన్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# యువ భారత క్రీడా విశ్వవిద్యాలయంతో తెలంగాణను క్రీడా శక్తిగా తీర్చిదిద్దుతాం

**క్రీడలను విద్యతో అనుసంధానం చేసి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తాం**
**శాసన మండలిలో మంత్రి వాకిటి శ్రీహరి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12:
తెలంగాణలో క్రీడలను విద్యతో అనుసంధానం చేసి, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (వైఐపీఈఎస్యూ)
ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.
శాసనమండలిలో సభ్యులు బల్మూర్ వెంకట నర్సింగరావు, మహేష్ కుమార్, శ్రీపాల్ రెడ్డి, అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారికి శాస్త్రీయ శిక్షణ, అత్యుత్తమ కోచింగ్ అందించడంతో పాటు స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ మెడిసిన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, పరిశోధన వంటి విభాగాలను ఒకే వేదికపైకి తీసుకురావడమే వైఐపీఈఎస్యూ ప్రధాన లక్ష్యమని మంత్రి వివరించారు. విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు దేశీయ, అంతర్జాతీయ ప్రముఖ క్రీడా విద్యాసంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ తో సహకారానికి సంబంధించిన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

**క్రీడా విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలు**
క్రీడాకారులకు కేవలం మైదానంలో శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆధునిక క్రీడా విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన ఆధారిత శిక్షణ అందించే విధంగా వైఐపీఈఎస్యూ లో కోర్సులను రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్ వంటి అంతర్జాతీయ పోటీలకు తెలంగాణ క్రీడాకారులను సిద్ధం చేసేందుకు హై పర్ఫార్మెన్స్ సెంటర్స్ తోపాటు ఆధునిక శిక్షణ విధానాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

**గ్రామీణ ప్రాంతాల నుంచే క్రీడా ప్రతిభను వెలికితీస్తాం**
క్రీడా ప్రతిభ పట్టణ ప్రాంతాలకే పరిమితం



కాకుండా తెలంగాణలోని ప్రతి గ్రామం నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మైదానాల అభివృద్ధి, ఇప్పటికే ఉన్న మైదానాల ఆధునీకరణ, క్రీడా పరికరాల సమకూర్పు, పాఠశాల స్థాయి నుంచే క్రీడా ప్రతిభను గుర్తించడం, మండల--జిల్లా స్థాయిలో ప్రతిభా అన్వేషణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.
అలాగే స్థానిక కోచ్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు శిక్షణ ఇవ్వడంతో పాటు అథ్లెటిక్స్, హాకీ, ఫుట్బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర క్రీడలకు ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. ఇప్పటికే సీఎం కప్ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఐదు అంచెలలో నిర్వహించామని, 2024 లో 12 కోట్ల వ్యయంతో 36 క్రీడ అంశాలతో 2 లక్షల 90 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. 2025లో 38.50 కోట్లతో 46 క్రీడాంశాలతో 5.42 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయని వెల్లడించారు. గ్రామీణ క్రీడా పోటీలను నిర్వహించి, ప్రతిభావంతులైన క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర స్థాయి అకాడమీలతో అనుసంధానం చేస్తామని తెలిపారు. బాలికలు, యువత క్రీడల్లో మరింతగా పాల్గొనేలా ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడతామని మంత్రి వెల్లడించారు.
క్రీడాకారులకు ప్రోత్సాహం
క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 145 మంది క్రీడాకారులకు 16 కోట్ల 60 లక్షలు ఇచ్చి, స్పోర్ట్స్ కోట ద్వారా 304 మంది అథ్లెట్లకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మహమ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్లకు డీఎస్పి స్థాయి ఉద్యోగాలు ఇచ్చామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో క్రీడా మైదానం -- ప్రతి యువకుడిలో క్రీడా ప్రతిభను పెంచి తద్వారా తెలంగాణను దేశంలోనే క్రీడా శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం క్రీడా రంగాన్ని బలోపేతం చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.
YIPESU ద్వారా క్రీడలు--విద్య--ఉపాధి--పరిశోధనలను అనుసంధానం చేసి, తెలంగాణ యువతకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు బడ్జెట్లలోనే క్రీడారంగానికి 1,535 కోట్లు కేటాయించగా, బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో కేటాయించిన మొత్తం కంటే ఈ ఒక్క ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ క్రీడా బడ్జెట్ ఎక్కువగా ఉందని తెలిపారు. గత కేటాయింపులతో పోలిస్తే క్రీడా బడ్జెట్ నాలుగు రెట్లు పెరిగిందన్నారు. గచ్చిబౌలిలో నూతన హాకీ స్టేడియం కోసం 2 టర్ఫులను ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్తో 700 కోట్లతో ఆధునీకరిస్తున్నామన్నారు. క్రీడా అకాడమీల సంఖ్య 6 నుంచి 19 కి పెరిగాయని, 2024 -26 మధ్య 13 కొత్త అకాడమీలు ఏర్పాటు చేశామని మంత్రి పేర్కొన్నారు. ఇందులో రెండు ఎలైట్ ఫిఫా ఫుట్బాల్ అకాడమీలు ఉన్నాయని, మహిళల ఫిఫా అకాడమీ దేశంలోనే మొట్టమొదటిదని మంత్రి స్పష్టం చేశారు. హకీంపేట్ కరీంనగర్ ఆదిలాబాద్ లో ఇప్పటికే మూడు స్పోర్ట్స్ స్కూల్స్ ఉండగా హనుమకొండలో కొత్త స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభం అయ్యిందని తెలిపారు.
హైదరాబాదులో తొలిసారిగా ఎఫ్ఐహెచ్ హాకీ ఉమెన్స్ వరల్డ్ కప్ 2026 క్వాలిఫైయర్స్ నిర్వహించామన్నారు.
హైదరాబాద్ వేదిక నుంచి టాప్ మూడు జట్లు ప్రపంచ కప్ కు అర్హత సాధించాయని మంత్రి వెల్లడించారు. డిసెంబర్ 11 నుండి 22 వరకు 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 నిర్వహణ ను 272 కోట్ల అంచనా వ్యయంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించబోతోందని తెలియజేశారు. ఖేలో ఇండియా గేమ్స్ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేందుకు అనుమతి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
హాకీ ఇండియా లీగ్ ,వరల్డ్ పికిల్ బాల్ లీగ్, ఆర్చరీ ప్రీమియర్ లీగ్,టెన్నిస్ ప్రీమియర్ లీగ్లు ఈ ఏడాది తెలంగాణలో నిర్వహించనున్నామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# విజయ డెయిరీని బలోపేతం చేసి పాడి రైతులకు అండగా నిలుస్తాం పాల సేకరణలో తాత్కాలిక తగ్గుదల..

**-పాడి రైతులకు ఎలాంటి బకాయిలు లేవు**
**-నాణ్యమైన పాల ఉత్పత్తులు, మార్కెటింగ్పై ప్రత్యేక దృష్టి**
**- డిమాండ్ కు సప్లై కు మధ్య ఉన్న వ్యత్యాసం తగ్గిస్తాము**
**-శాసనమండలి లో మంత్రి వాకిటి శ్రీహరి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 12 :
విజయ డెయిరీని మరింత బలోపేతం చేసి పాడి రైతులకు అండగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. శనివారం శాసనమండలిలో విజయ డెయిరీ పాల సేకరణకు సంబంధించిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. విజయ డెయిరీ పాల సేకరణలో తాత్కాలికంగా స్వల్ప తగ్గుదల నమోదైందని మంత్రి తెలిపారు. దీర్ఘకాలంగా కొనసాగిన లీన్ సీజన్ కారణంగానే ఈ తగ్గుదల ఏర్పడిందని వివరించారు.
గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో విజయ డెయిరీ రోజువారీ సగటు పాల సేకరణ వివరాలను మంత్రి వెల్లడించారు. ఏప్రిల్ 2023 -- మార్చి 2024: రోజుకు 3.60 లక్షల లీటర్లు, ఏప్రిల్ 2024 -- మార్చి 2025: రోజుకు 4.00 లక్షల లీటర్లు,



ఏప్రిల్ 2025 -- మార్చి 2026: రోజుకు 3.36 లక్షల లీటర్లు అని తెలిపారు. పాడి రైతుల సంక్షేమం, విజయ డెయిరీ బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. పాడి రంగంలో రైతులకు మరింత భరోసా కల్పించడంతో పాటు విజయ డెయిరీని ఆధునికీకరించడం, పాల ఉత్పత్తుల మార్కెటింగ్ను పెంచడం, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. పాడి రైతులకు చెల్లించాల్సిన పాల సేకరణ బకాయిలు ఏవీ లేవని మంత్రి స్పష్టం చేశారు. రైతుల నుంచి సేకరించిన పాలకు సంబంధించి ప్రభుత్వం, విజయ డెయిరీ చెల్లింపుల విషయంలో ఎలాంటి బకాయిలు లేవని పేర్కొన్నారు.

తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పాడి రైతులకు దేశంలోనే అత్యధిక ధర చెల్లిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం కృత్రిమ పన్నీరు ను నిషేధించిందని,విజయ డైరీ కేవలం పాలతో తయారు చేసే పన్నీరును విక్రయిస్తోందని తెలిపారు. విజయ డైరీకి ఆదాయం పెంచే విధంగా ఆయా స్థలాల్లో పెట్రోల్ బంక్ లు , షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. పశు వైద్య శాఖ లో 110 మంది డాక్టర్ లను 304 కాంపౌండర్లను నియమించామని వివరించారు.
రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి పాడి గేదెలను పంపిణీ చేసి పాల ఉత్పత్తులను పెంచేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. డిమాండ్ కు సప్లై కి మధ్య వ్యత్యాసం తగ్గిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పాడి రైతుల ప్రయోజనాలే ప్రజా ప్రభుత్వానికి ప్రాధాన్యత అని, విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి

హైదరాబాద్, అంబర్ పేట్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 12:
విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి అన్నారు. అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ వేడుకలు కాచిగూడ మ్యాడమ్ అంజయ్య హాల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా
బాలకిష్ట రెడ్డి పాల్గొని అవంతి గ్రూప్ చైర్మన్, మాజీ మంత్రి ఎం శ్రీనివాసరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో అనేక విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని వాటికి అనుగుణంగా విద్యార్థులు రాణించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కొత్త కోర్సులు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు




తెలిపారు. తెలంగాణ భారతదేశానికి ఒక దిక్సూచి లాంటిదన్నారు. అవంతి గ్రూప్ చైర్మన్ మాజీ మంత్రి ఎం. శ్రీనివాస రావు మాట్లాడుతూ.. అవంతి గ్రూప్స్ కళాశాల దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి



చేరుకుంటారని సూచించారు. అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధ్యక్షులు జ్ఞానేశ్వరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎంవి ఎస్ఎస్ నందీష్ అవంతి కళాశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్ . వెంకటరమణ, గౌతమ్ మోడీ, చరణ్, డొమినిక్ గాడ్ ఫ్రైడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల భూ దందాల భాగోతం బహిర్గతం చేస్తాం : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్12:**
22ఏ సమస్యకు గత ప్రభుత్వం కారణమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మండిపడ్డారు. ఈ 22ఏ పై శనివారం అసెంబ్లీలో మాట్లాడతానని అన్నారు. శనివారం అసెంబ్లీ వద్ద విలేకర్లతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బీఆర్ఎస్ నేతల భూదందాల భాగోతం బహిర్గతం చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే ప్రభుత్వ భూముల్లో వెంచర్స్ చేశారని విమర్శించారు. వాటిని నిషేధిత జాబితాలో పెట్టాలని కోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. భూబకాసురులు మేం కాదని.. గత పదేళ్ల పాలిన
నాయకులే దోచుకున్నారంటూ ఆరోపించారు. ఈ 22ఏలో కోటి16 లక్షల ఎకరాలు ఉన్నాయనేది అబద్ధమని స్పష్టం చేశారు. 40 ఏళ్లుగా జరిగిన తప్పుల వల్లే నిషేధిత జాబితాలో భూములు ఉన్నాయని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

## నాగపూర్- వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే త్వరలోనే పూర్తి చేస్తాం

## రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి




**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 12:**
నాగపూర్- వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే త్వరలోనే పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం శాసన మండలిలో సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రొ.కోదండరామ్ అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి సమాధానం ఇచ్చారు.
పర్కాల్ ప్రాంతానికి దగ్గరగా ఎగ్జిట్ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఈ విషయంపై ఎన్‌హెచ్ఏ అధికారులకు రేపే ఆదేశాలు ఇచ్చి, ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. నాగ్‌పూర్--మంచిర్యాల--వరంగల్--ఖమ్మం--విజయవాడ హైవే చాలా ముఖ్యమైన రహదారి అని మొత్తం 310 కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ ప్రాజెక్టులో 280 కిలోమీటర్లు తెలంగాణలోనే ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ రహదారి నాలుగైదు జిల్లాలను కలుపుతూ, తెలంగాణ నుంచి నాగ్‌పూర్, విజయవాడ వైపు ప్రయాణించే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. మంచిర్యాల--వరంగల్ రహదారిని ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలిచారు. 2023 మార్చి 31న ఎల్ఓఏ ఇచ్చి, మే 23న అగ్రిమెంట్ జరిగిందని,, మొదట 730 రోజుల్లో, అంటే రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే భూసేకరణ, కోర్టు కేసులు, ఇతర కారణాల వల్ల పనుల్లో ఆలస్యం జరిగిందన్నారు. భూసేకరణలో సమస్యలు పరిష్కరించాం. చిన్నచిన్న సమస్యలతో కొంత భూమి మాత్రమే పెండింగ్‌లో ఉందని, దానిని కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు.
ఆలస్యం కారణంగా కాంట్రాక్టర్‌కు ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్ ఇచ్చి, 31-12-2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించామని తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా మే 26న ఈ ప్రాజెక్టుపై ప్రత్యేకంగా రివ్యూ చేశారన్నారు. తెలంగాణకు ఈ రహదారి ఎంత ముఖ్యమో, ముఖ్యంగా నాగ్‌పూర్‌కు వెళ్లే ప్రజలకు ఎంత ఉపయోగకరమో ఆయన స్పష్టంగా చెప్పారని మంత్రి తెలిపారు. భూసేకరణ విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగదు. వారికి మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
కోదండరామ్ లేవనెత్తిన భూసేకరణ సమస్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. ప్రస్తుతం ఒకటి రెండు చోట్ల మాత్రమే భూమి అప్పగింత పెండింగ్‌లో ఉంది. ఒకచోట సుమారు 1 నుంచి 1.30 కిలోమీటర్లు, మరో ప్యాకేజీలో 5.7 కిలోమీటర్ల మేర సమస్య ఉందని, దాన్ని కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది కాగా, నిర్మాణ పనులు మొత్తం ఎన్హెచ్ఏఐ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నోడల్ ఏజెన్సీగా ఎన్హెచ్ఏఐ కి పూర్తి సహకారం అందిస్తోందని చెప్పారు.
ఎన్హెచ్ఏఐ అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు ఇస్తామన్నారు. 31 డిసెంబర్ 2027 నాటికి ఈ కీలక రహదారి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని
మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు.

## మట్టి వినాయకుడే మేలైన ఎంపికనల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్



**ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 12:**
**హాలియా:** పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు శ్రీ శ్లోక పాఠశాల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
శ్రీ శ్లోక పాఠశాల విద్యార్థులు, చైర్మన్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు కలిసి హాలియా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై కె. సాయి ప్రశాంత్కు మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులకు కూడా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కుకుడాల ఆంజనేయులు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించిన వారవుతారని తెలిపారు. ప్రకృతి మనకు అందించిన అమూల్యమైన వరమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాదియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ ,12. “విద్య పుస్తకాలకే పరిమితం కాదు; అనుభవాల ద్వారా సంప్రదాయాలను, విలువలను, సంస్కృతిని పిల్లలకు చేరువ చేయడమే నిజమైన విద్య.”






**ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 12:**
ఈ ఆలోచనకు అనుగుణంగా సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ చైర్మన్ జగదీశ్వర్ , డైరెక్టర్ డా. సుమన్ కుమార్ , ప్రిన్సిపల్ డా. వినయశ్రీ , వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి ప్రియాంకా ధూబే మార్గదర్శకత్వంలో గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా మట్టి వినాయక ప్రతిమల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి తాతయ్యలు, అమ్మమ్మలు, నానమ్మలు ఎంతో ఉత్సాహంగా హాజరయ్యారు. కొందరు దూర గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా వచ్చి తమ మనవళ్లు, మనవరాళ్లతో కలిసి మట్టితో అందమైన వినాయక ప్రతిమలను ఎంతో ఆనందంగా తయారు చేశారు.
పిల్లల ఉత్సాహాన్ని మించి పెద్దలు చూపిన ఆనందం, ఆసక్తి అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు సంప్రదాయం, సృజనాత్మకతను అనుభవిస్తూ నేర్చుకోవడంతో పాటు, తమ తాతయ్యలు, అమ్మమ్మలు, నానమ్మలతో ప్రేమ, ఆప్యాయతలతో కూడిన మధురమైన జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే అనుభూతిగా నిలిచింది.





## యాభై రెండేళ్ళ అరుణోదయలో

## యాభై ఏళ్ళ విమలక్క ప్రస్థానం 50 గంటల పాటు ఏకధాటిగా పాటా-ఆటా-మాటలతో సాగే ప్రజా కళా జాతర

**కరపత్రాన్ని నేడు ప్రజా కళా జాతర ఆహ్వాన సంఘం కమిటీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్, హైదరాబాద్ లో ఆవిష్కరించడం జరిగింది.**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 12 :**
ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయదీర్ తిరుమలరావు,ఆచార్య కట్టా భగవంత రెడ్డి, ప్రొఫెసర్ లక్ష్మి, అరుణోదయ విమలక్క పట్లోళ్ల నాగిరెడ్డి,మల్లేష్, మన్నారపు నాగరాజులు మాట్లాడుతూ...
ఈ నెల 26-27-28 (సెప్టెంబర్)2026 తేదీలలో 50 గంటల పాటు ప్రజా కళాజాతర హైదరాబాద్ లోని ఆర్టీసి కళ్యాణ మండపం,(అరుణోదయ నాగన్న ప్రాంగణం)బాగ్‌లింగంపల్లి యందు నిర్వహించ బడుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.
నేటి ఢిల్లీ జంతర్ మంతర్ పోరాటం జనతా మంత్రమై దేశవ్యాప్తంగా విద్యార్థి- యువతను కదిలిస్తున్నట్లే,1960-70 ల కల్లోల దశాబ్దంలో నక్సల్బరి-శ్రీకాకుళం-
గోదావరిలోయ విప్లవోద్యమాలు అరుణోదయ ఏర్పాటుకు ప్రేరణ నిచ్చాయన్నారు. సహజంగానే విప్లవోద్యమాలు విప్లవ కవులను-కళాకారులను సృష్టించుకుంటాయి.కానీ అలాంటి విప్లవ ప్రజా సాంస్కృతికోద్యమాల్లో చివరికంటా నిలబడే వాళ్ళు అరుదుగా ఉంటారన్నారు.అలాంటి అరుదైన వ్యక్తుల్లో విమలక్క ఒకరన్నారు. ఇంట్లో నుండే తండ్రి, అమరుడు,తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కామ్రేడ్ బండ్రు నర్సింహులు పోరాట వారసత్వాన్ని ఆమె అందుకుందన్నారు. ఎనిమిది పదులు దాటి కనుమూసిన తల్లి బండ్రు నర్సమ్మ కాయకష్టాన్ని, ఆత్మీయ ప్రేమలను పుణికిపుచ్చుకుందన్నారు. విప్లవ కార్యకర్త,కవి కామ్రేడ్ మిత్ర జీవిత సహచర్యం ఆమె విప్లవ ప్రజా కళా జీవితానికి తోడయ్యిందని,వందలాది మంది అమరుల త్యాగాలు ఆమెను ఆగిపోకుండా వెన్నుతట్టి ముందుకు నడిపించా యన్నారు.ఇంటి పక్క పొలంలో నాట్ల పాటలు, ఇంటి ముందు బతుకమ్మ ఆటా-పాటలు బాల్యం నుండే ఆమెను గాఢంగా ప్రభావితం చేశాయన్నారు. ఒగ్గు,ఢమరుకం శబ్దంతో కథా గానమైనా,పీరీల ఆటలైనా-పాటలైనా, బాలసంతు గంటల మేలుకొలుపులైనా,చిందు బాగోతాలైనా,శారద వీణపై పలికిన కమ్యూనిస్టు చింతలాపుడి రాంరెడ్డి కథయినా,బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వీరగాథైనా, కిన్నెరపై పలికిన పండుగల సాయన్న సాహస గాథయినా విమలక్కనే కాదు, తెలంగాణ కవి గాయకులెందరినో ప్రభావితం చేశాయన్నారు. తెలంగాణ ప్రజా కళలు, జానపదాలు విప్లవతత్వంతో తెలంగాణ సమాజాన్ని విడదీయలేనంతగా పెనవేసుకున్నాయన్నారు. అందుకే విమలక్క తన జీవితంలో విప్లవ గేయాలను గద్దర్ లాగా ప్రదర్శన స్థాయికి తీసుకురాగలిగిందన్నారు. బుర్రకథ,ఒగ్గు కథ,భూమి బాగోతం,బతుకమ్మ, కోయ-గోండు నృత్యాలు, ప్రత్యేకించి సిగ్నేచర్ డ్యాన్సులో డప్పు కళాకారుల నృత్యం లాంటివి ఎన్నో ఆమె ప్రదర్శనలలో భాగమై ఉన్నాయి.ఇవే నేటి ప్రజా కళాజాతరకు ప్రేరణ అన్నారు.
50 ఏళ్ల కాలంలో విమలక్క పాడిన పాటలన్నీ పాడుతూ ఆమెతో గొంతు కలుపుదాం.తద్వారా ప్రజా ఉద్యమాలతో మమేకమౌదాం.విమలక్క ఆడిన ఆటలకు పాదం కలుపుదాం.తద్వారా ప్రజా ఉద్యమాల సంస్కృతిక సారథులుగా నిలబడుదాం.విమలక్కనే కాదు మొత్తం తెలుగు సమాజాన్ని,భారతదేశాన్నిఉర్రూతలూగించిన జానపద సంపదతో, లెక్కలేనన్ని కళారూపాలతో మమేకమౌదాం. అంతరించే దశలో ఉన్న వాటిని తట్టి లేపుదాం. అనాధరణకు గురవుతున్న వాటిని ఆదరిద్దాం.అందుకే విమలక్క యాభై ఏళ్ల పాటు పాడుతున్న విప్లవ పాటలు,కుల హక్కుల పాటలు,సామాజికోద్యమ పాటలు,పర్యావరణ పాటలు,అమరుల స్మృతి గీతాలు,స్త్రీ విముక్తి గీతాలు,ఆదివాసీ స్వయం పాలనా పాటలు, బృందగానాలు అన్నీ కలిసి పాడుదాం. కార్పోరేటీకరణ, మనువాదాలు కవల పిల్లలై సాగిస్తున్న దాడులను నిరసిస్తూ ఆమె పాడిన పాటలతో, వర్తమానంలో సాగుతున్న ఉద్యమాలతో మమేకమవుదాం.
ప్రజా కోణం నుండి ప్రదర్శించబడుతున్న సకల నృత్య రీతులు, కళారూపాలు అన్నీ ప్రదర్శిద్దాం.అదే సమయంలో ఆమె ప్రదర్శించిన బుర్రకథ, ఒగ్గు కథ, బ్యాలే,నృత్య నాటిక మొదలుకొని అన్ని మనమే మళ్ళీ ప్రదర్శన చేద్దాం.తెలుగు నేలపై ప్రత్యేకించి కళల కాణాచిగా తెలంగాణలో ఉదయించిన అన్ని కళల ప్రదర్శనకు 50 గంటల పాటు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం."ప్రజా కళా జాతర"లో భాగస్వామ్యం కావడానికి అందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాం.ఈ కార్యక్రమం ఆద్యంతం రికార్డు చేసి ప్రజలకు అందించబడుతున్నందున తాము పాడే పాటలను, కళారూప ప్రదర్శనలను ముందుగా కార్యక్రమ నిర్వాహకులతో నమోదు చేసుకోవాలని తద్వారా సమన్వయం చేసుకోవాలని కోరుతున్నాం.ఇది కేవలం 50 పాటల కార్యక్రమం మాత్రమే కాదు.50 మంది ఉపన్యాసకుల విశ్లేషణలు,50 అనుభవాల మేళవింపు కార్యక్రమం.అలాగే ఇక్కడ విమలక్క పాటల ప్రదర్శనలే కాదు, తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ లతో పాటు నలుమూల నుండి వచ్చే బహుళ ప్రజా కళలు, జానపద కళారూపాలు అన్నీ ప్రదర్శించబడే ప్రజా కళా జాతర.మనువాద సంస్కృతి మూఢత్వమై, సామ్రాజ్యవాద సంస్కృతి విశృంఖల దోపిడితత్వమై సాగిస్తున్న దాడికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతి నిర్మాణంలో భాగమయ్యే సంస్థలను, శక్తులను,వ్యక్తులందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాం.విప్లవ ప్రజా సాంస్కృతిక శక్తుల ఐక్యతను కాంక్షిస్తున్నాం.
అరుణోదయ విమలక్క ఒక వ్యక్తి కాదు, సామూహిక శక్తి.1974 మే 12న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో పురుడు పోసుకునేటప్పటికే బాల గాయనిగా అడపాదడపా ఆమె తండ్రి వేలు పట్టుకుని వెల్తూ ప్రజావేదికలపై పాడుతున్నారు. అరుణోదయ ఆవిర్భావం తర్వాత ఆలేరుకు వచ్చిన అరుణోదయ ప్రచార బృందంతో కలిసి క్యాంపెయిన్ లో పాల్గొన్నారు.ఎమర్జెన్సీలో జైల్లో ఉన్న తండ్రి కామ్రేడ్ బండ్రు నర్సింహులును చూడడానికి పోయినప్పుడు కాశీపతి, హెచ్ ఆర్కె,వరవరరావు తదితరులు ఆమెతో జైల్లోనూ పాటలు పాడించుకున్నారు. 1976లో కామ్రేడ్ జంపాల స్మృతిలో గూడ అంజన్న రాసిన పాటను రాంసత్తయ్య ద్వారా నేర్చుకొని పాడే నాటికే విమలక్కకు 12 ఏళ్ళు నిండాయి.వాస్తవంగా 2016లో టిపిఎస్‌కె, నటరాజ కళానికేతన్‌లు కల్సి విమలక్క 45 ఏళ్ళ పాటల ప్రస్థానం సభ జరిపారు.అందులో గద్దర్ పాల్గొన్నారు.
అయితే విమలక్కకు కానూరి వెంకటేశ్వరరావు, రాంసత్తన్న లాంటి గురువులు,రామారావు, నాగన్న,రాజేంద్రప్రసాద్, అంబిక,ప్రొ. వినయ్ బాబు,వీరన్న,కరుణ, గంగ,ఉష,దేవి,చైతన్య, జయ,బాల్‌నర్సయ్య, చందర్ రాములు, రాయికృష్ణ లాంటి ప్రజా కళా యోధుల సహచర్యం ఒక ఎత్తయితే,విమలక్క శక్తి అంతా బృందగానం. విద్యార్థినిగా పిడిఎస్‌యు లో చేరి భువనగిరి డిగ్రీ కళాశాల సాంస్కృతిక కార్యదర్శిగా గెలిచింది. పీఓడబ్ల్యూ (స్త్రీ విముక్తి) నల్లగొండ జిల్లా అధ్యక్షురాలిగా, రాష్ట్ర కోశాధికారిగా ఎన్నో మహిళా ఉద్యమాలకు నాయకత్వం వహించింది. అయినా విమలక్క ప్రధాన చిరునామా మాత్రం అరుణోదయనే. ఆమె ప్రధాన కృషి అంతా ప్రజా సాంస్కృతిక ఉద్యమ గానమే.ఈ కృషిలో సంస్థతో పాటు, తన బృందం యొక్క శక్తి విమలక్క ద్వారా సమిష్టిశక్తిగా ప్రదర్శితమవుతుంది. అందులో కంజెర,డప్పు, డోలు,గజ్జెలు,ఒక్కోసారి పిల్లనగ్రోవి అన్ని వాయిద్యాలు తోడై బలమిస్తాయి.తన బృందంతో ఢిల్లీ,ముంబై, కలకత్తా,బెంగళూరు, చెన్నై,లక్నో,రాంచి, లాంటి మహానగరాలతో పాటు గోవా, కళింగ నగర్, (ఒరిస్సా), జాజా (బీహార్), బిలాయి (ఛత్తీస్ గడ్) త్రిశూర్ (కేరళ), జలంధర్ (పంజాబ్) లాంటి ఉద్యమ ప్రాంతాలన్నీ తిరిగారు. అమెరికా,మలేషియా లాంటి దేశాల తెలుగు సంఘాలతో ఎన్నో జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. 1995లో తిరుపతి, 1995లో హైద్రాబాద్, 2004లో ముంబై, 2014లో హైద్రాబాద్ అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లలో తన బృందంతో ప్రదర్శనలిచ్చారు. బహుజన బతుకమ్మను తలకెత్తుకుని 15 ఏళ్లుగా తెలంగాణ చుట్టిరావడంతో పాటు, ఖతార్ వెళ్లి బతుకమ్మ ఉద్యమ సందేశం వినిపించారు.తన ప్రస్థానంలో డజన్ల కొలది పాదయాత్రలు, అరెస్టులు, కేసులు, జైళ్లే కాకుండా ప్రజల మన్ననలందుకున్న సత్కారాలు, అవార్డులు ఉన్నాయి. ఆమెపై నిర్బంధాన్ని ఖండిస్తూ పలు పుస్తకాలు వచ్చాయి. ప్రజా ఉద్యమ అవసరాల్లో విమలక్క రాసిన వ్యాసాలతో పాటు, ఇంటర్వ్యూలు, పోడ్ కాస్టులకు లెక్కేలేదు. ఆమె కళా ప్రదర్శనలను, వ్యక్తిత్వాన్ని విడమర్చి చెప్పే వ్యాసాలున్నాయి. పలు వాఖ్యానాలున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆమె పాటా-అటా-మాటా అన్నింటికి మించి మిలిటెంట్ పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి.అవన్నీ గుది గుచ్చి ఒక దగ్గరకు చేర్చే ప్రయత్నం చేస్తున్నాం.ఈ కృషిలో విమలక్క తన జీవితాన్ని ప్రజలకంకితం చేసి బతుకొచ్చని నిరూపించారు.అలాంటి అంకిత స్వభావం గల కార్యకర్తలను,ప్రజా కళాకారులను తీర్చిదిద్దుకోవడానికి విమలక్క ప్రస్థానం స్ఫూర్తిదాయకం కావాలని ఆశిస్తున్నాం.50 గంటల పాటు సాగే ఈ ప్రజా కళా జాతర నిర్వహణ కమిటీలో స్వచ్ఛంధంగా భాగం కావాలని ఆయా సంస్థలను,శక్తులను, వ్యక్తులను సవినయంగా కోరుతున్నాం.ఈ సందర్భంగా “అరుణోదయ విమలక్క ప్రజా సాంస్కృతికోద్యమ ప్రస్థానం విప్లవ సాంస్కృతికోద్యమ “దశా-దిశ” అనే పుస్తకాన్ని వెలువరిస్తున్నాం. వందలాది మంది కవులు - కళాకారులు, విద్యావేత్తలు,న్యాయ కోవిదులు, హక్కుల కార్యకర్తలు, ప్రజా వైద్యులు, కుల నిర్మూలనా వాదులు, జర్నలిస్టులు ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామిక- అభ్యుదయ శక్తులంతా ఈ ఆహ్వానసంఘంలో భాగస్వాములే.ఈ
కార్యక్రమం విజయవంతం కావడానికి ఆర్థికంగా, హార్థికంగా సహకరించా లని విజ్ఞప్తి చేస్తున్నాం.
ఈ కార్యక్రమంలో... అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, సహాయ కార్యదర్శి రాకేష్, ఉపాధ్యాయ దర్శిని పత్రిక పూర్వ సంపాదకులు ప్రకాష్ రావు,ూూూ పాండు నాయక్,ూ×ఖీఖ నాయకులు యాకయ్య, రైతు-కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వరరావుూణాఖ (విజృంభణ)
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్,ూ×ఖీఖ ప్రధాన కార్యదర్శి అంజయ్య, ఒగ్గు రవి,వెంకటేష్, రాజేష్,సౌమ్య,శ్రీలత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.
ప్రజా కళా జాతర ఆహ్వాన సంఘం.




ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



## ఈ రోజు శ్రీ త్యాగరాయగానసభ లో జరిగిన కార్యక్రమాలు





**హైదరాబాద్, చిక్కడపల్లి,ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 12 :** ఈ కార్యక్రమాలు అన్నికూడా trinet live మరియు ganasabha tv యూట్యూబ్ ఛానెల్ లో ప్రత్యక్ష ప్రసారం జరిగాయి



































## శాస్త్రీయ కళలతో వ్యక్తిత్వ వికాసం

**హైదరాబాద్, రవీంద్రభారతి ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 12:** శాస్త్రీయ కళలు వ్యక్తిత్వ వికాసానికి, భారతీయ వారసత్వ పరిరక్షణకు, విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడతాయనియక్షగాన కంఠీరవ పసుమర్తి శేషుబాబు, ప్రముఖ సంగీత విద్వాంసురాలు, ప్రొఫెసర్ డా. కె. శేషులత విశ్వనాథ్ అన్నారు. ప్రముఖ నృత్య సంస్థ నృత్యదీక్షాలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా 'నృత్యార్పణం ' పేరిట శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పసుమర్తి శేషుబాబు పాల్గొని కె. శేషులత విశ్వనాథ్ ఐపీఎస్ , డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. శిల్పవల్లి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వై. లలిత సింధూరి, యక్షగాన కళాకారుడు డా. పసుమర్తి శేషుబాబు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతలో క్రమశిక్షణ, విలువలు, సృజనాత్మకత పెంపొందించడంలో శాస్త్రీయ నృత్యాలకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు.

1999లో లక్ష్మీ శంకర్ కళా దర్శకత్వంలో ప్రారంభమైన నృత్యదీక్షాలయ సంస్థ దాదాపు మూడు దశాబ్దాలుగా శాస్త్రీయ నృత్య కళా రంగానికి విశేష సేవలందిస్తోందని కొనియాడారు.



సభ సమన్వయకర్త వెంకట్ దీక్షితులు ప్రారంభోపన్యాసం చేశారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన చారిత్రక, పౌరాణిక, ఆధ్యాత్మిక అంశాలను ప్రతిబింబించే అగస్త్య మహర్షి, ఛత్రపతి శివాజీ, శ్రీరామకృష్ణ పరమహంస, రమణ మహర్షి వంటి మహనీయుల జీవితాలు, భావజాలాన్ని నృత్య రూపకాలు ఆకట్టుకున్నాయి.

## అపురూపం ఖ్యాతి పుట్ట కూచిపూడి రంగ ప్రవేశం







**హైదరాబాద్, రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 12:** ప్రముఖ నాట్య గురు బొంపల్లి సుధీర్ రావు శిష్యురాలు ఖ్యాతి పుట్ట కూచిపూడి రంగ ప్రవేశం సద్గురు శివానంద నృత్యమాల అకాడమీ (వరంగల్ ) ఆధ్వర్యంలో శిల్పకళా వేదిక ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ సినీ నటుడు మురళీమోహన్, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రవి పుట్ట రాణి దంపతులు ఖ్యాతి పట్టుదలతో కూచిపూడి నృత్యంలో రాణించడం అభినందనీయమన్నారు. కూచిపూడి రంగంలో ప్రసిద్ధి చెందినగురు బొంపల్లి సుధీర్ రావు వద్ద 2024 సంవత్సరంలో శిక్షణ ప్రారంభించి కళ రంగంలో దొరికిన ప్రతి అవకాశంలో అంకితభావంతో తన శిక్షణను కొనసాగించిందన్నారు. రంగ ప్రవేశం కేవలం నేర్చుకున్న అంశాల ప్రదర్శన మాత్రమే కాదని కొనసాగుతున్న ప్రయాణంలో ఒక మైలురాయి మాత్రమేనన్నారు.

ఖ్యాతి గీతం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతూ .. కళా రంగంలో రాణించడం సంతోషంగా ఉందన్నారు. చదువుతోపాటు నృత్యం, కర్ణాటక సంగీతం, టెన్నిస్ రంగాలలో రాణిస్తుందని తెలిపారు. గురు బొంపల్లి సుధీర్ రావు వరంగల్ లో 40 సంవత్సరాల క్రితం పది మంది విద్యార్థులతో అకాడమిని స్థాపించి దాదాపు 600 మంది విద్యార్థులు కూచిపూడి రంగంలో రాణించారని పేర్కొన్నారు. అనేకమంది విద్యార్థులు సిసిఆర్టి స్కాలర్ షిప్

8 మంది విద్యార్థులు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నుండి స్కాలర్ షిప్ పొందుతున్నారని తెలిపారు. సభకు ముందు ఖ్యాతి ప్రదర్శించిన గజవదన, ఎందరో మహానుభావులు, భామ కలాపం, శంకర శ్రీగిరి, జయ జయ దుర్గే తదితర అంశాలు ఆకట్టుకున్నాయి.










Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136